
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 04, జనవరి 2026 | 16 పేజీలు


- నేటికీ అందని పెట్టుబడి సాయం
- ముమ్మరంగా సాగుతున్న యాసంగి వ్యవసాయ పనులు
- అందుబాటులో సరిపడా యూరియా
- పెరిగిన సన్నాల సాగు



# భరోసాపై అన్నదాత.. ఆందోళన



మండల కేంద్రాలలో ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా యూరియాను అందజేసే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. వ్యవసాయ పనులు పూర్తికావస్తున్నప్పటికీ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతు న్నారు. రైతు భరోసా అందజేస్తారా అనేది ప్రశ్నా ర్థకంగా మారింది. ప్రతి సంవత్సరం రెండు పంటల కు రైతు భరోసా వర్తింప చేస్తున్నారు. కానీ యాసంగి వరి సాగు నిమిత్తం నేటికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించలేదు. ప్రభుత్వం నుండి స్పష్టత లేకపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు.

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** యాసంగి వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈనెల 15 లోపు వరి నాట్లు వేసే ప్రక్రియ పూర్తి చేసే దిశగా రైతులు చర్యలు తీసుకుం టున్నారు. అదునులో నాట్లు వేసి అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేస్తున్నారు. వానాకా లంలో పంట చేతికి వచ్చే సమయానికి ముంథా తుఫాను ప్రభావంతో చేతికొచ్చే పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. యాసంగి సీజన్ పై కొండంత ఆశలు పెట్టుకున్నారు. అధిక పంట దిగుబడి సాధనకు చర్యలు చేపట్టారు. యాసంగి సీజన్లో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. సరిపడా యూరియాను అందుబాటులో ఉంచారు.

2 లో..



# గోపాల మిత్రల.. గోస

2 లో..

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

పాడి రైతులకు వెన్నుదన్నుగా నిలవాల్సిన గోపాలమిత్రులు నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా గోశాలలు, పశుపోషణ, పాడి రైతులకు సేవలందిస్తూ 25 ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న గోపాలమిత్రులకు తగిన ప్రతిఫలం దక్కకపోవడం ఆందోళన కలిగిస్తోంది.గత 9 నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో గోపాలమిత్రుల కుటుంబాలు అర్ధాకాలితో జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. రోజువారీ ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య అవసరాలు కూడా నెరవేర్చలేని స్థితిలో ఉన్నా మని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి పశుసంపద అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ప్పటికీ, ఉద్యోగ భద్రత లేకపోవడం, కనీస వేతన హామీ అమలు కాకపోవడం గోపాల మిత్రులను మానసికంగా కుంగదీస్తోంది.



ఎన్నికల సమయంలో ఇచ్చిన వేతనాల పెంపు, రెగ్యుల రైజేషన్ వంటి హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోవైపు, గోపాలమిత్రుల కష్టాలు నేరుగా పాడి రైతులపై ప్రభావం చూపుతున్నాయి. పశువులకు సరైన సంరక్షణ, ఆరోగ్య సేవలు

- 9 నెలలుగా నిలిచిపోయిన గౌరవ వేతనాలు
- అర్థాకాలితో అలమటిస్తున్న బాధిత కుటుంబాలు
- కరువైన ఉద్యోగ భద్రత
- 25 ఏళ్లుగా అందిస్తున్న సేవలకు దక్కని ప్రతిఫలం
- పాడి రైతులకు అందని వెన్నుదన్ను
- నెరవేరని ఎన్నికల హామీ



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

2 లో..

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

# జాతీయ రోడ్డు భద్రతా 2026 మాసోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- నో హెల్మెట్ - నో పెట్రోల్" నినాదంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



2 లో..

# భరోసాపై అన్నదాత ఆందోళన

### (మొదటి పేజీ తరువాయి..)

శాటిలైట్ మ్యాప్ ఆధారంగా కేవలం పంటలను సాగుచేసిన రైతులకు మాత్రమే ఈ నిధులు ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడంతో యాసంగి సీజన్ రైతు భరోసా అందుతుందా అనే సందేహము రైతులు వ్యక్తం చేస్తున్నారు. నేటికీ ప్రభుత్వము స్పష్టత ఇవ్వకపోవటము రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం అనుమానాలకు దారితీస్తుంది. సూర్యాపేట జిల్లాలోని 486 గ్రామాలు 23 మండలాల పరిధిలో 2,70,853 మంది రైతులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 8,95,680 ఎకరాల సాగు భూమి ఉంది. 2,70,853 మంది రైతులు భూమిని సాగు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరానికి 5000 చొప్పున రెండు విడతల్లో పెట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరానికి 6 వేల రూపాయలు రెండు విడతల్లో ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని ప్రకటించింది. గడిచిన యాసంగిలో జిల్లా వ్యాప్తంగా 2,44,423 మంది రైతుల ఖాతాల్లో రూ. 232. 92 కోట్లు జమ చేశారు. పది ఎకరాలు పైబడి ఉన్న రైతులకు మాత్రం పెట్టుబడి సాయం అందజేయలేదు. పది ఎకరాల లోపు ఉన్న కొందరి రైతులకు ఈ పథకం కింద నిధులు అందలేదు. ఈ వానాకాలం సీజన్లో పంటలను సాగు చేసిన ప్రతి రైతుకు పథకాన్ని వర్తింప జేయగా జిల్లాలో 2,87,234 మంది రైతులకు రు. 366.50 కోట్లు అందించారు. జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు 3.50 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి చేశారు. సాగు అంచన 4.82 లక్షల ఎకరాలుగా నిర్ణయించారు. ఇతర పంటల్లో కూరగాయలు వేరుశనగ పెసర కంది పత్తి తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంటలను కూడా అంతంతమాత్రంగానే సాగు చేస్తున్నారు. నెల రోజులకు పైగా వ్యవసాయ పనులు చేస్తున్నప్పటికీ నేటికి రైతు భరోసా నిధులు ఇవ్వకపోవడంతో రైతులే సొంతంగా పెట్టుబడి పెట్టుకొని వ్యవసాయ పనులు చేస్తున్నారు. రైతు భరోసా పై ప్రభుత్వము స్పష్టత ఇవ్వకపోవడంతో ఈ యాసంగి సీజన్లో రైతు భరోసా పరిస్థితి ఏమిటా అని ఆందోళనలో అన్నదాత ఉన్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద కూడా వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మూసి, సాగర్ ఎడమ కాలువ కింద కూడా పనులు పుంజుకున్నాయి. ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తే సాగు పనులు వేగవంతం కానున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో కొందరు రైతులు వెదజల్లే పద్ధతి, డ్రం సీడర్ పద్ధతిని అవలంబిస్తున్నారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల పరిధిలో ఎస్సారెస్పీ ఆయకట్టు సుమారు 2.20 లక్షల ఎకరాల వరకు ఉంటుంది. సుమారు 1.50 లక్షల ఎకరాల వరకు ఈ ఆయకట్టు కింద వరి సాగు జరుగుతుంది. నీటి విడుదలకు అన్నదాత ఎదురు చూస్తున్నారు. అధికారులు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా యాసంగి సీజన్లో 35 వేల మెట్రిక్ టన్నుల వరకు రైతులకు యూరియా సరఫరా చేశారు. తిరిగి రైతులకు అవసరం ఉండడంతో మరికొంత అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు. క్వింటాకు ప్రభుత్వము 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో సన్నాల సాగు పెరిగింది. గత యాసంగి సీజన్లో 2,63,250 ఎకరాల్లో సన్నాలను సాగు చేశారు. ఈ వానాకాలం సీజన్లో 3,86,093 ఎకరాలలో సాగు చేశారు. ప్రభుత్వము 2025 వానాకాలం సీజన్లో ఇప్పటివరకు 41,519 మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయగా వీరికి రూ. 100.49 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించాల్సి ఉండగా రూ. 49.64 కోట్లు మాత్రమే చెల్లించింది. ఇంకా బోనస్ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ వానాకాలం సీజన్లో యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. తీవ్ర కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాసంగిలో మాత్రం ఇబ్బంది కలగకుండా యూరియాను సరిపడా అందుబాటులో ఉంచారు. 2024 యాసంగి సీజన్లో వరి. 12,05,396 మెట్రిక్ టన్నుల దిగుబడి రాగా 2025 వానాకాలంలో వరి 11,96,887 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. పత్తి 9.70 లక్షల క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. యాసంగి వ్యవసాయ పనులకు కూలీల కొరత తీవ్రమైంది. ముఖ్యంగా గ్రామాల్లో కూలీలు అందుబాటులో లేకపోవడంతో యంత్రాలను వినియోగించక తప్పడం లేదు. యంత్రాలు కూడా దొరకకపోతే వెదజల్లే పద్ధతికి డ్రం సీడర్ పద్ధతి ద్వారా వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటున్నారు. సమయం కలిసి రావడంతో పాటు పెట్టుబడి కూడా తగ్గుతుందని అధిక దిగుబడి సాధించవచ్చని రైతులు ఆశిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సదరు పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. యాసంగి సీజన్ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని బకాయి పడ్డ బోనస్ చెల్లించాలని రైతులు కోరుతున్నారు. రైతు భరోసా చెల్లించాలని పలుచోట్ల వామపక్ష పార్టీల నాయకులు రైతు సంఘాల నాయకులు ఆందోళనలు కూడా చేపడుతున్నారు. ప్రజల, రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ఆమె పక్షాలు ఆందోళన చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. రైతు భరోసా పై నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వం పై వామపక్ష నాయకులు రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు పూర్తి కావస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.

# గోపాల మిత్రలు గోస

### (మొదటి పేజీ తరువాయి..)

**25 ఏళ్ల సేవలకు దక్కని గుర్తింపు..**

పశుపోషణ శాఖ ఆధ్వర్యంలో 1998-99 సంవత్సరాల నుంచి ప్రారంభమైన గోపాలమిత్ర వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయిలోపశువుల సంరక్ష పాల ఉత్పత్తి పెంపుపశువుల పోషకాహారం, వ్యాధులపై అవగాహపాడి రైతులకు సలహాలువంటి కీలక సేవలు అందిస్తున్నారు. 25 ఏళ్లుగా నిరంతరం పనిచేస్తున్నా, ఇప్పటికీ వీరిని తాత్కాలిక ఉద్యోగులుగానే పరిగణిస్తూ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. గౌరవ వేతనం ఎం? జీవనం ఎలా? ప్రస్తుతం గోపాలమిత్రులకు నెలకు లభిస్తున్న గౌరవ వేతనం అత్యల్పంగా ఉండగా, అది కూడా నెలల తరబడి నిలిచిపోవడం వారి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోంది. చాలామంది గోపాలమిత్రులురేషన్‌పై ఆధారపడుతూప్రైవేట్ అప్పులు చేస్తూవ్యవసాయ కూలీలుగా పనిచేస్తూజీవనం సాగించాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

**కుటుంబాలపై తీవ్ర ప్రభావం...**

గోపాలమిత్రుల కుటుంబాల్లోపిల్లల చదువులు మధ్యలో ఆగిపోవడంవైద్య ఖర్చులు భరించలేకపోవడంఇంటి అద్దెలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితులు సర్వసాధారణంగా మారాయని సమాచారం. కొందరు గోపాలమిత్రులు ఉద్యోగాలు వదిలేసి వలస వెళ్లే పరిస్థితి కూడా నెలకొంటోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర స్థాయిలో సుమారుగా 1500 మంది విధులు నిర్వహిస్తుంటే అదే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 285 మంది విధులు నిర్వహిస్తున్నారు. అందులో సూర్యాపేట జిల్లాలో 85 మంది ,నల్గొండ జిల్లా 130 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 70 మంది చొప్పున గోపాల మిత్రులు పాడి రైతులకు సేవలందిస్తున్నారు.

**నెరవేరనిఎన్నికల హామీ...**

గత ఎన్నికల సమయంలో గోపాలమిత్రులకు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రరెగ్యుల రైజేషన్, సేవలకు గౌరవంవంటి హామీలు ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిపై స్పష్టమైన చర్యలు లేకపోవడం గోపాలమిత్రుల్లో ఆగ్రహాన్ని పెంచుతోంది.

**ప్రభుత్వ నిరక్ష ్యమ్లా? శాఖల మధ్య సమన్వయ లోపమా?..**

వేతనాలు నిలిచిపోవడానికిబడ్జెట్ ఆలస్యం, శాఖల మధ్య సమన్వయ లోపం,పరిపాలనా నిరక్ష్యంల్కారణాలుగా వినిపిస్తున్నా, అధికారికంగా స్పష్టమైన ప్రకటన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**పోరాటాలకు సిద్ధమవుతున్న గోపాలమిత్రులు...**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతేజిల్లా కేంద్రాల్లో ఆందోళనలు,ధర్నాలురాష్ట్రస్థాయి ఉద్యమాలునిర్వహిస్తామని గోపాలమిత్ర సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

### (మొదటి పేజీ తరువాయి..)

అధికారులను ఆదేశించారు.శనివారం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, రాబోయే 12 రోజులలోపు లక్ష్యాన్ని పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఓటరును




కవర్ చేసేలా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ, జిల్లాలో రోజువారీగా నిర్దేశించిన లక్ష ్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా శాతం వందకు వంద ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




# జాతీయ రోడ్డు భద్రతా 2026 మాసోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి**

జనవరి 3జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష ్యంతో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు.ఈ మాసోత్సవాల ప్రారంభ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిరక్ష ్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, ప్రజలలో అవగాహన పెంపొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, బస్సు స్టాండ్లు, ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఆటో,లారి డ్రైవర్ లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలు తగిలి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే ఉద్దేశంతో“ నో హెల్మెట్ - నో పెట్రోల్ ” అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడుటలో మీ వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.కావున జిల్లాలోని ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.అలాగే ప్రతి వాహనదారుడు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కాబట్టి అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూనే, అవసరమైన చోట కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరోసారిరోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం”అని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి,అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య,ఎస్.బి సీఐ రాము,2టౌన్ సీఐ రాఘవరావు,1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,డి.టి.ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# నకిలీ బంగారం ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డి.ఎస్.పి. కె. శివరాం రెడ్డి**

**6గురు అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా అరెస్ట్, రిమాండ్**

**వన్ టౌన్ పరిధిలో జరిగిన కేసులో 1.5 లక్షల నగదు, 6 సెల్ ఫోన్స్, అర కేజీ నకిలీ బంగారం స్వాధీనం**





నల్గొండ టౌన్ జనవరి 03, ప్రభాత వార్త: నల్గొండ వన్ టౌన్ పట్టణంలోని నెహ్రూ గంజ్ ప్రాంతంలోని వినాయక కిరాణా షాపు వద్దకు ఇద్దరు వ్యక్తులు కిరాణా సామాను తీసుకొని, షాప్ యజమానితో పరిచయం చేసుకొని, మాటలు కలిపి పాత బంగారం తక్కువ ధరకు 15 లక్షల విలువైన బంగారం కేవలం 5 లక్షలకు ఇస్తామని నమ్మించి, బ్యాంకు వద్దకు తీసుకెళ్లి 5 లక్షల రూపాయలు డ్రా చేయించి మోసం చేసి నకిలీ బంగారం అంటగట్టిన విషయంలో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగింది.ఇట్టి కేసులో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్, సీసీఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి తేదీ 02.01.2026 రోజు ప్రకాశం బజార్ లో నమ్మదగిన సమాచారం మేరకు నేరస్తులను పట్టుకున్నారు. వివరాలు లోకెళ్తే.. ఎ1) రమేశ్ కుమార్ తండ్రి మానాజీ వ. 30 సం.లు, నివాసము రాంసిన్ గ్రామము, భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్

ఎ2) పురన్ కుమార్ తండ్రి హీరా జీ (పరారీలో ఉన్నాడు)

ఎ3) రాజా రామ్ తండ్రి పిరా జీ, వ: 38 సం. సం. లు,నివాసము లెదర్ మేర్ గ్రామము, భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్.

ఎ4) మహేంద్ర కుమార్ తండ్రి రమేశ్ కుమార్, వ. 19 సం.లు,వృత్తి ప్లాస్టిక్ ఫ్లవర్ వెజ్ తయారీ మరియుఅమ్మకము, నివాసము:రాంసిన్ గ్రామము, భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా

ఎ5) మానా రామ్ తండ్రి హీరా జీ వ. 38 సం.లు, నివాసము బాసడా దంజీ గ్రామము, జసంపుర తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్.

ఎ6) సురేశ్ కుమార్ తండ్రి లాలా రామ్ వ. 28 సం.లు, నివాసము రాంసేన్ గ్రామము, బీన్ మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్

ఎ7) పేరు దేవా రామ్ తండ్రి హీరా జి, వ. 45 సం.లు,నివాసము బాసడ ధంజి గ్రామము, బీన్ మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్

పై నేరస్తులు గత నెల రోజుల క్రితం నల్గొండ పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం పేరుతో కతాలగూడెం శివారులో గుడిసెలు వేసుకొని వారి కుటుంబ సభ్యులతో ఉంటూ, అమాయక ప్రజలను నకిలీ బంగారం పేరుతో మాయమాటలు చెప్పి డబ్బులు సంపాదించాలనే పథకం వేసి నెహ్రూగంజ్ లోని వినాయక షాప్ యజమానిని బురిడి కొట్టించి 5 లక్షలు కాజేసి తప్పించుకొని తిరుగుతున్నారు. నిన్న అనగా తేదీ 02.01.2026 రోజు పట్టుబడి చేయగా వారు చేసిన నేరం ఒప్పుకోగా, వారి వద్ద నుండి 1.5 లక్షల నగదు, 5 సెల్ ఫోన్ లు, అర కేజీ నకిలీ బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఇట్టి కేసులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డిఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, వన్ టౌన్ ఎస్సైలు లచ్చి రెడ్డి, వెంకట నారాయణ, సిబ్బంది విష్ణు, రబ్బానీ, అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వహీద్, దస్తగిరి, మహేశ్, నాగరాణి తదితరులను అభినందించారు.

# మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి ఫూలే కృషి

**చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్**



**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :** మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి ఫూలే అని సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ సంఘ సంస్కర్త, తొలితరం మహిళా ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఏపీపీ చైర్పర్సన్, ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా సర్పంచ్ సుందర్ మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం సమాజ చైతన్యంలో మహిళల భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమళ్ళ దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహ్మా, దేశపాక మధు, పెరిక రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ ఆవుల మాధవి, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో...

మహిళల విద్యకు వెలుగును అందించి, సమాజ మార్పుకు బాటలు వేసిన దేశ తొలి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహిళలకు అక్షరాలు నేర్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొని యాడారు. మహిళలకు చదువు అందితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందు తుందనే దూరదృష్టిని ముందుగానే గుర్తించిన తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి

**చిట్యాల రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వట్టిమర్తి, ఏపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆరెగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సంఘ సంస్కర్త, దార్శనికురాలు, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వట్టిమర్తిలో సర్పంచ్ మేడి శ్రీలతశ్రీనివాస్, హెచ్ఎం యాదయ్య, ఆరెగూడెంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, ఉపసర్పంచ్ జుంజు రాజు, హెచ్ఎం బి. అరుణ, ఏపూర్‌లో హెచ్ఎం బండ మోహన్ రెడ్డిలు సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సామాజిక అసమానతలు, కుల వైషమ్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ స్వేచ్ఛ, సమానత్వాలకు మార్గం వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. నిమ్నవర్గాల బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి, స్త్రీ విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. అలాగే మహిళల్లో చైతన్యం పెంపొందించేందుకు మహిళా సేవా మండలిని స్థాపించి, స్త్రీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఈనాటి తరం సావిత్రిబాయి చూపిన మార్గంలో నడిచినప్పుడే నూతన, సమాన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. చదువునే ఆయుధంగా మలచుకొని సావిత్రిబాయి సమాజంలో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. విద్యార్థులందరూ విద్యను తమ శక్తిగా మలుచుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయినీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వట్టిమర్తి ఉన్నత పాఠశాలకు తొలిసారిగా విచ్చేసిన గ్రామసర్పంచ్ మేడి శ్రీలత శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు దామనూరి పృథ్వీ, మేడి హరికృష్ణ, నర్రా రాములమ్మ, సిరిపంగి లక్ష్మమ్మలను హెచ్ఎం, ఉపాధ్యాయులతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెరుమాళ్ళ ఆనంద్, పి. చంద్రయ్య, ఎ. నరసింహా, పెంటయ్య, సబీహా, బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, వాహీద్, నర్సయ్య, లీలావతి, వెంకన్న, విద్యావాలంటీర్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మాజీ జడ్పిటిసి మాద యాదగిరి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

**కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, మాద మమత సైదులు గౌడ్, కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు శ్రీను, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, చెవుగోని రవి, నంద్యాల వెంకటరెడ్డి, ముత్యాల లింగయ్య, సోమగాని రామకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్,ముషం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శశిధర్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, స్థానిక నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, కోమటి దశరథ, కొంపల్లి సైదులుగౌడ్, నిమ్మన గొట్టి సైదులు, అంతటి అంజయ్య, మేడి విజయ్ కుమార్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్ , బొడ్డుపల్లి రమేష్, మద్దెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
## టీడీపీ సర్పంచులకు సన్మానం.



**కోదాడ, జనవరి 3, ప్రభాతవార్త :**

కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర నాయకులు ఓరుగంటి ప్రభాకర్ తెలిపారు. శనివారం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన 5 సర్పంచులు, 7 ఉప సర్పంచులు, 46 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ గెలుపుతో కోదాడలో పార్టీ బలోపేతంగా ఉందని మరొకసారి రుజువైందన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పని చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ గెలుపు పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్లా గురవయ్య, వేమూరి సతీష్, చక్రాల ఉమా పిచ్చయ్య, అక్కినపల్లి శ్రీరాములు, సీనియర్ నాయకులు బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, కృష్ణారావు,కోడే వాసు, ఉప్పగండ్ల శ్రీను, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీను,కొల్లు సత్యనారాయణ, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి లో ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు

**మునగాల,జనవరి 3, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో వీధుల లోని విద్యుత్ స్తంభాలకు నూతనంగా ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా వీధి దీపాల ఏర్పాటుతోపాటు గ్రామంలోని అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సహకారంతో గ్రామంలో అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంతోనే రాజకీయంలో నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి శ్రీనివాస్, సందీప్, వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మహిళా అభ్యున్నతి...




**.... కోదాడ జనవరి 3, ప్రభాత వార్త:**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాలను ప్రజా చైతన్య వేదిక సారథ్యంలో శనివారం స్థానిక ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలాంకరణ తో ఘనంగా నివాళులర్పించారు. వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి, స్త్రీ విద్య హక్కుల కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష కృషిని , జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్య ద్వారానే మహిళలు, బలహీన వర్గాలు, స్వావలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యావంతులైన మహిళలు సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జే ఆర్ కే మూర్తి, నరసింహారావు, రామ నరసయ్య, బడుగుల సైదులు, జి ఎల్ ఎన్ రెడ్డి, ఉదయగిరి, షేకు శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, ప్రసాదు, బాబు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త:**

స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ ఆమె చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై ముఖ్యంగా కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని, 1897లో ప్లేగు బాధితులకు సేవ చేస్తూ తాను వ్యాధి బారిన పడి మరణించారని ఆ త్యాగమయి జ్ఞాపకార్థం పూణే యూనివర్సిటీ పేరును సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయంగా మార్చారని, దేశంలో బాలికల కోసం తొలి పాఠశాలను పెట్టిన సావిత్రిబాయి సేవలకు గుర్తింపుగా ఆమె జయంతిని ఖిఖిమహిళా ఉపాధ్యాయ దినోత్సవంఖిఖి గా నిర్వహించు కుంటున్నామని అన్నారు. అదేవిధంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకుల సేవలను కొనియాడుతూ వారిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా ,కర్నాటి శ్రీధర్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. మహిళ అధ్యాపకులు.. రజిత, తేజశ్రీ,సుజాత,హేమలత, శైలజ,మణి, నాగరాణిలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త :**

మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం క్రీడా దుస్తులను సర్పంచ్ వెంపటి రామారావు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన శెట్టి భాస్కర్, శ్రీనివాసులు ముందుకొచ్చి క్రీడా దుస్తులను విరాళంగా అందజేయడంతో సర్పంచ్ పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. ఉపేందర్, ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, మాజీ ఉపసర్పంచ్ శెట్టి సతీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమాజంలోని రుగ్మతలను రూపుమాపిన మహిళా ఉపాధ్యాయురాలు

**మునగాల , జనవరి 3, ప్రభాతవార్త:**



స మా జ ం ల ో ని రుగ్మతలను రూపుమాపిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కేజీబీవీ ప్రత్యేక అధికారి బి సునీత అన్నారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మత భేదాలకు అతీతంగా విద్యారంగాన్ని రాణించాలని స్త్రీలు విద్యాభివృద్ధి రాణించాలని తొలిగా పాఠశాల ను ప్రారంభించిందన్నారు. విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని మరువలేనిది అన్నారు. విద్యార్థినిలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఆమె జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు.జ్యోతి, భూలక్ష్మి, విజయనిర్మల, తస్లీమా బేగం, రజిత ,రేణుక ,నాగలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.




## మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి



**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త:**

ప్రత్యేక పాఠశాలలు స్థాపించి బాలికల విద్య బాలికల సాధికారత కోసం పనిచేసిన గొప్ప మహిళా నేత సావిత్రిబాయి పూలే అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ పూణేలో 1848 లోనే బాలికల విద్య కొరకు పాఠశాల స్థాపించి, అనతి కాలంలోనే 52 పాఠశాలలను విస్తరింప చేసి బాలికలకు విద్యను అందించి,వారిని ప్రోత్సహించారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి జరుగుతుందని స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన తొలి తరం మహిళా నాయకురాలని ఆమే చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్,బాణాల కవిత నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు చిన్న శ్రీను,గుండు విజయరామారావు,కత్తి విజయ్,కాసాని శివ కృష్ణ, దున్నా రాజు, పాతకోట్ల రాము,మోలాన, బీరవల్లి తరుణ్ రెడ్డి,మామిడి రామ కృష్ణ,బెల్లంకొండ సాయి, నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి



**నడిగూడెం, జనవరి 3, ప్రభాతవార్త**

:రైతులు ఇబ్బందులు పడకుండా తగినంత యూరియాను సరఫరా చేయాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం నందు యూరియా పంపిణీ పట్ల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరకు వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్,మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.మండల వ్యవసాయ అధికారి మల్సూర్ మాట్లాడుతూ నడిగూడెం,వల్లాపురం,కాగిత రామచంద్రపురం,తెల్లబల్లి పిఏసియస్ కార్యాలయాల్లో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఏఈఓ పిచ్చయ్య,వార్డు నాయకులు రాము,రియాజ్ గోపినాథ్,విజయరామారావు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి,తరుణ్ రెడ్డి,కోటయ్య,కార్యాలయ సిబ్బంది శ్రీను,ఉపేందర్, ప్రతాప్,సాయి,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**మహారాజుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త**

జనవరి 3 మున్సిపాలిటీ హిల్ కాలనీలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో.. శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీమతి రేణుక ని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే గొప్పతనం వారు చేసిన సేవల గురించి పలు మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న,నరసింహారావు,ప్రసాద్ రావు,రేణుక,సంధ్య, మహారాజుల



సేవా సంఘం సభ్యులు భద్రయ్య(బద్రి)వీరబాబు,అలుపూరిశ్రీను విజయ్,మురళి,శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 03 ప్రభాతవార్త:**

మండల కేంద్రం లోని నూతన సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా మండల పరిధిలోని అన్ని పాఠశాలలో మండల విద్య అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. అన్నారు అదేవిదంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. అన్నారు కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని



సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తిరుపతమ్మ శ్రీను పాలకవర్గం సభ్యులు పావని విజేందర్ రెడ్డి రహీమ్ వెంకటయ్య కార్యదర్శి శేఖర్ రిటైర్డ్ పి ఈ టీ నర్సింహా రావు గోపి తదితరులు పాల్గొన్నారు

## సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక

**త్రిపురారం, జనవరి 3. ప్రభాతవార్త:.**

నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 2, 3వ తేదీల్లో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఫెయిర్) లో త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సాయి వర్ష, నవ్య, తేజస్విని తాము ఎంపిక చేసుకున్న అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు వారి ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులునూనె సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గాలి శుద్ధికరణ, సింథటిక్ బయాలజీ అనే అంశాలపై ప్రదర్శనలు ఇచ్చి జిల్లా స్థాయిలో ఎంపికైన ఏడు అంశాలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు అంశాలలో ప్రథమ స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. దీంతో ఈనెల 6 నుండి 9 వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తమ ప్రదర్శనలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులను మెరుగైన శిక్షణ తర్ఫీదులతో వారి అభిరుచులకు అనుగుణంగా వారు ఎంచుకున్న ఈ అంశాలలో మెలుకువలు నేర్పించిన గైడ్ టీచర్లు అనుముల పద్మ, దానవత్ సైదానాయక్, జి జానకమ్మలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జిల్లా స్థాయిలో మూడో స్థానం పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ సలీం తెలిపారు.

## లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:**

అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన కాట్నం లింగయ్య గౌడ్ ఇటీవల తన కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందడంతో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, బల్గురు వెంకట్ గౌడ్ కానా ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా టెస్ట్ సభ్యులు నాతిని గణేష్ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కళ్ళు గీత కార్మిక సంఘం జిల్లా, అనుమల మండల కమిటీ తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షులు నర్సింగ్ సైదులు, కాట్నం పరమేష్, కాసాని సత్తయ్య, నాగరాజు ,లింగమ్మ, చెన్నయ్య, రాము, పార్వతమ్మ, హేమలత, నవీన్, నాగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సంద్ర గణేష్ కుటుంబానికి న్యాయసేవాల పరంగా అండగా ఉంటాం

హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:



అనుముల మండలం చిన్న అనుముల గ్రామానికి చెందిన సంద్ర సత్యనారాయణ రామలింగమ్మ కుమారుడు సంద్ర గణేష్ మూడు రోజుల క్రింతం మిర్యాలగూడ లోని హాస్పిటల్ వారి నిరక్ష ్యల్ల కారణంగా వాటర్ అనుకుని కెమికల్ సేవించి ప్రాణాలు కోల్పోయాడు. అట్టి విషయాన్ని ఏకే ఫౌండేషన్ ఛైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్ తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరంగా పోరాడడానికి తాను ఉచితంగా వాకలత్ చేస్తానని, డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న వారి కూతురుకి డిగ్రీ అయిపోగానే ఉద్యోగం కల్పించే భాధ్యత తనదని తెలియజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో వారితో పాటు అనుముల మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ రావుల లక్షమమ్మ లింగయ్య యాదవ్, సీనియర్ నాయకులు,మాజీ వార్డు మెంబర్ సంద్ర వెంకటేశ్వర్లు యాదవ్, కూరాకుల మల్లయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంద్ర నాగరాజు యాదవ్, రావుల యాదగిరి, రావుల సైదులు బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, రావుల రాము యాదవ్, మన్నెం కోటి, పిట్టల సందీప్ ముదిరాజ్, కట్టెబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ వార్త

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పనిచేయాలి

**త్రిపురారం,జనవరి 3. ప్రభాత వార్త:.**

అజ్ఞానంతో నిండిన అణగారిన మహిళలల్లో అక్షర జ్యోతి వెలిగించిన మహనీయులు, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పనిచేయాలని త్రిపురారం సర్పంచ్ బైరం లక్షి ్మ కృష్ణ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అక్షర జ్ఞానంతోనే మహిళలు జీవితాల్లో వెలుగు నింపవచ్చని అదే విషయాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టి గ్రామ గ్రామాన పాఠశాలలు పెట్టించి మహిళలకు అక్షరాభ్యాసం చేసిన మహనీయులన్నారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ తో కల్సి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కంప సాగర్ ప్రాథమికో న్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్థా నిక సర్పంచి కొండా రమాదేవి భాస్కర్ ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ పూలే దంపతులు చేసిన త్యాగాన్ని సేవను సమాజంలో మూఢనమ్మకాలను పారదోల డానికి ఎంతగానో ఉపకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి అంజి కుమార్, నాయకులు నంద్యాల రంగారెడ్డి తదితరులున్నారు.

## జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గుర్రంపోడు విద్యార్థుల ప్రతి

**గుర్రంపోడు, జనవరి 3 ప్రభాతవార్త:**



గుర్రంపోడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పోలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రంపోడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయి విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.కొప్పోలు విద్యార్థి వేస్ట్ మేనేజ్మెంట్ ఆల్టర్నేటివ్ ప్లాస్టిక్స్ అంశం జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో గెలిచినందుకు పి ఆర్ టి యు గుర్రంపోడు మండల శాఖ తరఫున మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి గౌస్ మొహియుద్దీన్, వద్ది రెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్న విద్యార్థులకు మరియు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## ఏకే ఫౌండేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన జానా, ఐఐటి రామయ్య

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 3:**



ఏకే ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సరస్వతి పుత్రుడు, మాజీ శాసనమండలి సభ్యులు ఐఐటి రామయ్య ల చేతులమీదుగా ఏకే ఫౌండేషన్ ఛైర్మన్ కట్టబోయిన అనిల్ కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు తి.రీ ఫౌండేషన్ ఛైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి కొనియాడి అభినందించారు. అనంతరం అనిల్ కుమార్ ఇరువురికి బొకే ఇచ్చి, శాలువతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంతోష్, కందగట్ల సందీప్, రవీందర్ రెడ్డి, సంపత్ కుమార్, రవి, పులి శ్రీకాంత్, మన్నెం కోటి, మోహన్ చారి, అనిల్ నాయక్, కాతోజు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్లకు ఎంపికైన రోగులకు హైదరాబాద్ తరలింపు

**మునుగోడు-గట్టుప్పల్ మండలాల ప్రజలకు అవకాశం**

**కంటి సమస్యలేని నియోజకవర్గమే లక్ష్యం**

**ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే**

మర్రిగూడ /మునుగోడు: ప్రభాతవా



మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో 11వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్ - శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 10 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7,506 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 1,490 మందికి కంటి శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. అదేవిధంగా 2,994 మందికి కండ్లద్దాలు ఉచితంగా అందజేశారు. శిబిరాల్లో పరీక్షలు చేయించుకుని శస్త్రచికిత్సలకు ఎంపికైన రోగులను ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలించి అక్కడి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ సేవల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల కంటిచూపు మెరుగుపడుతోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రేపు నిర్వహించనున్న 11వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు, గట్టుప్పల్ మండలాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.




## రామ్ రెడ్డిపల్లి లో సావిత్రిబాయి పూలే జయంతి

మర్రిగూడ, జనవరి 3 (ప్రభాత వార్త):



మర్రిగూడ మండలంలోని రామ్ రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆడపిల్లల విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే అని ఉపాధ్యాయులు కొనియాడారు. సమాజంలో నెలకొన్న అన్యాయాలు, మూఢనమ్మకాలు, వివక్షలను రూపుమాపేందుకు ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళల విద్యే సమాజాభివృద్ధికి పునాది అనే భావనను ఆచరణలో చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రత్న కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చొరవ

మర్రిగూడ జనవరి 03 ప్రభాతవా



ఖుదాబక్షపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రామాలయం వెనుక నుంచి కొత్తూరు గ్రామానికి వెళ్లే సాగర్ తాగునీటి పైపు లైన్లలో లీకేజీ ఏర్పడి తాగునీరు కలుషితమవుతున్న సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి, పాండు గౌడ్ శుక్రవారం వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. అదేవిధంగా కొత్తూరు గ్రామంలోని పలు కాలనీల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల కారణంగా ఇండ్లలోకి పాములు వస్తున్నాయని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, ప్రజల భద్రత దృష్ట్యా ఆ చెట్లను తొలగించారు. ఇక మర్రి సమీపంలో రోడ్డు పక్కన ఉన్న బావి వద్ద మట్టి ప్రమాదకరంగా మారడంతో, ప్రమాదాలు జరగకుండా జేసీబీ సహాయంతో బావిని మట్టితో పూడ్చివేశారు. గ్రామంలో తాగునీరు, భద్రత, రహదారి సమస్యలను తక్షణమే పరిష్కరించిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి, పాండు గౌడ్ కు గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామ సమస్యలను పరిష్కరిస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు

### సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలికి ఎమ్మెల్యే బాలునాయక్ శుభాకాంక్షలు

కొండమల్లేపల్లి, 3జనవరి, ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల సర్పంచ్ ఫోరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన కోల్ ముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమావత్ సరస్వతి రవినాయక్‌ని శనివారం రోజున దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ సర్పంచ్‌ల సమన్వయంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లఫోరం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షి ంచారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, గుర్రపు తండా సర్పంచ్ రమావత్ సేవా నాయక్, రామునిగుండ్ల తండ సర్పంచ్ సంగీత సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ అరుణ శక్రు నాయక్, కొర్ర తండ ఉప సర్పంచ్ నాగరాజ్ నాయక్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం



చండూరు, 3జనవరి, ప్రభాతవార్త:

పార్లమెంటు మెగా క్రీడోత్సవ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మెగా క్రీడోత్సవ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిలు మాట్లాడుతూక్రీడలలో గ్రామీణ యువతి యువకులను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండల నియోజకవర్గ పార్లమెంటు స్థాయిలలో నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందించడానికి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, మహిళలకు కోకో. నిర్వహించడం జరుగుతుందని, జనవరి 7న అన్ని మండల కేంద్రాలలో పోటీదారులు టీంల యొక్క పేర్లు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. అదేవిధంగా గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి అందజేస్తాంన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ , రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు కోమటి వీరేశం , ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ , మండల బిజెపి అధ్యక్షులు, చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు, మున్సిపల్ బిజెపి అధ్యక్షులుపందుల సత్యం గౌడ్, రాజేంద్ర నాయక్, దాచేపల్లి నరసింహ, రావుల ఎల్లప్ప, సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు మెంబర్లు, భూత్ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి

చింతపల్లి, 3జనవరి, ప్రభాతవార్త:

సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ అధ్యక్షతన నిర్వహోహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా మండల విద్యాధికారి నీరుడు అంజయ్య హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయమని, వారు మహిళలు చదువుకోవడం కోసం 1848లో పూణేలో పాఠశాలను స్థాపించి అనేక మంది మహిళలకు వితంతువులకు విద్యను అందించారన్నారు. అడుగడుగునా ఛాందసవాదుల అవమానాలను దాటుకొని అంతులేని ఆత్మవిశ్వాసంతో విద్య ఆయుధంగా సమాజ మార్పే ధ్యేయంగా పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వితంతు వివాహాలు నిర్వహించారని, వితంతుల కోసం ఆశ్రమాలను స్థాపించారన్నారు. సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల చింతపల్లిలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అశ్ర, టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, యాదగిరి, కుటుంబ సంక్షేమనిధి జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ చింతపల్లి మండల కన్వీనర్ మోహన్, విశ్వనాథ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



మర్రిగూడ /గట్టుపల్, జనవరి 03 ప్రభాత వార్త +

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో చదువుల తల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్య కోసం, అణగారిన వర్గాల పిల్లల చదువు కోసం నిరంతరం పోరాడిన సావిత్రిబాయి పూలే దేశానికి ఆదర్శప్రాయమైన మహిళా శక్తిగా నిలిచారని వక్తలు కొనియాడారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్, రావుల ఎల్లప్ప, తాందారు పెళ్లి లింగస్వామి, భీమనపల్లి శంకర్, భీమనపల్లి రాజు, భీమనపల్లి సుధాకర్, బద్దుల వెంకటేశం, టేకుమట్ల మహేష్, వనం సాయి, గంగాదేవి అనిల్, ధోటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచులను అవమానించడం సమంజసం కాదు.

కొండమల్లేపల్లి, 3జనవరి, ప్రభాతవార్త:

నిన్న జరిగిన సర్పంచుల ఫోరం అధ్యక్షుని ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఎన్నికపై కేశ్యతండ సర్పంచ్ రాజు నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో తాను మండల పార్టీ అధ్యక్షుడిని అడుగగా ఎమ్మెల్యే సలహా మేరకు త్వరలో సమావేశం ఏర్పాటుచేసి ఏకగ్రీవంగా ఫోరం అధ్యక్షులను ఎన్నుకుందామని చెప్పడంతో ఈ విషయాన్ని అంగీకరించానని, ఈ విషయం మాట్లాడుకున్న గంట సమయం తర్వాత మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి సరస్వతి రవి నాయక్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ సభ్యులతోపాటు టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఉండడం గమనార్హమన్నారు. కాంగ్రెస్ పార్టీకి 22 మంది సర్పంచులు ఉన్నారని, వారిలో పదిమందికి మాత్రమే సమాచారం ఇచ్చి టిఆర్ఎస్ పార్టీ సర్పంచుల మద్దతుతో ఫోరమ్ అధ్యక్షులను ప్రకటించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాని సర్పంచుల ఇంటికి వెళ్లి వారితో బలవంతంగా సంతకాలు పెట్టించుకోవడం సరైనది కాదని , ఇట్టి సమావేశాన్ని ఒక రెస్టారెంట్లో ఏర్పాటు చేసి 11 గంటల రాత్రి ఇట్టి విషయాన్ని ప్రకటించు కోవడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. దీనికి మద్దతుగా గుడి తండా సర్పంచ్ కృష్ణ, వడత్య తండా సర్పంచ్ సర్దార్ నాయక్, గాజీనగర్ సర్పంచ్ రమేష్ నాయక్, దోనియాల సర్పంచ్ రామకృష్ణ, గుమ్మడవెల్లి సర్పంచ్ సుమలతలు ఖండించినట్లు పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఉద్దీపన విద్యార్థులకు బహుమతులు

ప్రిన్సిపాల్ గంగాధర్ భద్రయ్య

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 3** నల్గొండ పట్టణంలో రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో నకిరేకల్ ఉద్దీపన వివియం పాఠశాల విద్యార్థులకు రెండు విభాగాల్లో జిల్లాస్థాయి ద్వితీయ బహుమతులు సాధించారు. ఎం ఐశ్వర్య 6వ తరగతి విద్యార్థికి స్మార్ట్ ఇరిగేషన్( సూక్ష్మ నీటి పారుదల) ప్రాజెక్టుకు మరియు కే. అభివర్ధన్ 7వ తరగతి విద్యార్థికి నాచురల్ చాక్లెట్స్( సహజమైన స్వీట్స్) ప్రాజెక్టు విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. మొత్తం ఉద్దీపన పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు తొమ్మిది రకాల ప్రాజెక్టులపై పార్టిసిపేషన్ చేశారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తో పాటు సైన్స్ ఫెయిర్ కమిటీ సభ్యులు అభినందించారు. వారికి బహుమతులు అందజేశారు. ఉద్దీపన పాఠశాల ప్రిన్సిపల్ గంగాధరి భద్రయ్య కోఆర్డినేటర్ సతీష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మా పాఠశాల స్థాపించి రెండు సంవత్సరాలు అవు తున్నప్పటికీ మా విద్యార్థులు జిల్లా స్థాయిలో



రెండు బహుమతులు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ గంగాధరి భద్రయ్య తెలిపారు. ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉద్దీపన వివియం పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధరి భద్రయ్య కోఆర్డినేటర్ చెరుకు సతీష్ ప్రైమరీ హెడ్మాస్టర్ రామయ్య ఉపాధ్యాయులు శ్రీలత శిరీష జీవన్ శ్రీలత నాగమణి నాగజ్యోతి మాధురి లక్ష్మీప్రసన్న హమీద సరిత వెన్నెల వినయ్ విజయ పాల్గొన్నారు

# యువత గ్రామ అభివృద్ధికి ఉత్సాహంగా పనిచేయాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 03



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు యువత ఉత్సాహంగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మిన్నైన సేవలు అందించి అందరి ఆదరణ అభిమానాలు పొందాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ బెల్యా నాయక్ లు అన్నారు. ప్రజలు గ్రామాలలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున యువతకు అవకాశం ఇచ్చినందున వారు రెట్టింపైన ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. శనివారం తెలంగాణా సచివాలయం నందు నార్కెట్పల్లి మండలం బాజకుంట గ్రామ సర్పంచ్ పల్లగొర్ల నాగరాజు వారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనను అభినందించి శాలువాతో సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్ని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, మట్టి పల్లి శ్రీను, ఇట్టబోయిన మహేష్ యాదవ్, ఎల్మారెడ్డి ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళ విద్య విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03** విద్యా విప్లవ జ్యోతి, భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు. సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు యువజన నాయకులు చింత విక్రం. శనివారం నార్కెట్ పల్లి మండలంలోని తొండల్ వాయి గ్గ్రామలో ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్క రించుకొని పాఠశా లప్రధానోపాధ్యాయులు శరత్, సత్యనారాయణ, ఆయేషా జాబిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలలో భాగంగా చింత విక్రమ్, చిన్నపాక సుధాకర్, చింత మహేష్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, స్కేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణచివేత, అవమానాలు, అడ్డంకులను లెక్క చేయకుండా విద్యనే ఆయుధంగా చేసుకొని సమాజ మార్పుకు నాంది పలికిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చేసిన సేవలను, స్మరించుకుంటూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత చక్రీ, చింత గున్ను, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక మార్పుకు నాంది సావిత్రీబాయి పూలే

డా.బెల్లి యాదయ్య ప్రధాన చార్యులు



**నకిరేకల్.ప్రభాతవార్త .జనవరి 3** శనివారం రోజు కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు మహిళా సాధికారత విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రధాన ఆచార్యులు మాట్లాడుతూ ఛాందసాచారాలు, తిరోగమన విలువలు రాజ్యం చేస్తున్న చీకటిరోజుల్లో స్త్రీలకు నిమ్నవర్గాలకు విద్యనేర్పి సామాజిక మార్పుకు నాందిపలికిన స్త్రీమూర్తి సావిత్రీబాయి ఫూలే అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు.. మహాత్మా జ్యోతిబాఫూలే అర్ధాంగిగా సంస్కరణోద్యమానికి వెన్నుదన్నుగా ఉంటూ ఉపాధ్యాయు రాలిగా, కవయిత్రిగా, స్త్రీ అభ్యుదయ ప్రచారకురాలిగా సావిత్రీబాయి ఫూలే నిర్వహించిన పాత్ర మహత్తరమైందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు, సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి సావిత్రీ బాయి ఫూలే జీవన రేఖలను విద్యార్థులకు స్ఫూర్తివంతగా వివరించారు. కార్యక్రమానికి మహిళాసాధికారత విభాగం కోఆర్డినేటర్ కె.హరిత సమన్వయ కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్, సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల తరఫున మహిళా అధ్యాపకులన్ను ప్రధానాచార్యులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03** సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం నార్కట్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. కార్య క్రమంలో సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు, అయిత రాజు యాదయ్య, వేముల నరసింహ, బోడ శంకర్, చల్లా వాసుదేవ్, దోసపాటి కోటయ్య, యానాల రాంరెడ్డి, మంద రవి, ప్రజ్ఞపురం సత్య నారాయణ, పర్రె పాటి సైదులు, మంద చిన్న, ఇడుకుల్లా బిక్షమయ్య, ఎస్.కె సమ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి సుభానుద్దీన్, మరియు నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఆకట్టుకుంటుకున్న మాక్ అసెంబ్లీ..

చిట్యాల, జనవరి 3, ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులచే నిర్వహించిన మాక్ అసెంబ్లీ అందరినీ ఆకట్టుకుంది. అధికార పక్షం, ప్రతిపక్ష హోదాలో విద్యార్థుల అభినయం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా దుప్పెల్లి శివప్రసాద్, స్పీకర్ గా షేక్ యాస్మిన్, రోడ్లు భవనాల శాఖమంత్రి గా కొత్తపల్లి అశ్విత్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా బాకి పూజ, శాసనసభ ప్రతిపక్ష నేత గా గంజి శివసాయి, మంత్రులుగా గాదె శివాని, వందన కుమారి, రుద్రవరం భవాని, పాల శిరీష, మేడి శివమణి, పోకల చరణ్, పోలెపల్లి అరుణ్ సాయి, చొప్పరి రామ్ చరణ్ వ్యవహరించారు. మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుశీల అభినందించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

చిట్యాల, జనవరి 3, ప్రభాతవార్త



స్థానిక పిఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుశీల సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఎ.పద్మజ, కోణం శ్రీనివాస్, జి ఇందిర, ఎ కవిత, ఎన్ సైదులు, జి శైలజ, జె మంజుల, ఎండి సాదిక్, ఎన్ సరళ, డి కుసుమ, బి నవీన్, ఎం హైమావతి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన అవశ్యం

కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్

**కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త** రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ అన్నారు. శనివారం కట్టంగూర్ గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు హెల్మెట్లు ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు, సీట్ బెల్టులు ధరించి వేగ పరిమితులు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో పాటు ఫోన్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమన్నారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ మునాస సత్యనారాయణ, బండారు సతీష్ గౌడ్, వెల్లెంల శంకర్, నాగయ్య, శ్రీను, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రతా 2026 మాసోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## నో హెల్మెట్ – నో పెట్రోల్" నినాదంతో
## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం
## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,





**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. జనవరి 3** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు. ఈ మాసోత్సవాల ప్రారంభ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, ప్రజలలో అవగాహన పెంపొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, బస్సు స్టాండ్లు, ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఆటో,లారి డ్రైవర్ లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలు తగిలి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే ఉద్దేశంతో" నో హెల్మెట్ – నో పెట్రోల్ " అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడుటలో మీ వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కావున జిల్లాలోని ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ప్రతి వాహన దారుడు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడప కూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కాబట్టి అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూనే, అవసరమైన చోట కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరోసారి"రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, ఎస్.బి సీఐ రాము, 2టౌన్ సీఐ రాఘవరావు, 1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డి.టి.ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి చేయాల్సిన అవసరం ఉంది

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ. ప్రభాతవార్త .జనవరి 3** సావిత్రిబాయి పూలే 159 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే భారత రాజ్యాంగంలో విద్యా హక్కు చట్టం, సమానత్వ చట్టాలు పొందు పరచడం జరిగిందని అన్నారు. ప్రత్యేకించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు మహిళ విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం బాలిక విద్యకు ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పిందని, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలికలు మహిళల అభ్యున్నతికి కార్యక్రమాల నిర్వహణతో పాటు, బాలికలు మధ్యలోనే బడిమాని వేయకుండా చూడటం, మహిళా అక్షరాస్య పెంపు కై ఉల్లాస్ వంటి పథకాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళలు చదువు నేర్చుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతున్నదని, స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసల్యాడం జరుగుతున్నదని,, మహిళలని చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో సావిత్రి బాయి పూలే ను స్ఫూర్తిగా తీసుకొని వీటన్నిటిని అమలు చేస్తున్నారని, అందువల్ల సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు. బ్రిటిష్ పరిపాలన కాలంలో అనేక రకాల సామాజిక రుగ్మతలు సమాజంలో ఉండేవని, సతీ సహగమనం, బాల్య వివాహల వంటి వాటిని వ్యతిరేకిస్తూ జ్యోతిబా పూలే చేపట్టిన సామాజిక ఉద్యమంలో సావిత్రిబాయి పూలే భాగస్వామి అయి సామాజిక కార్యకర్తగా పని చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రధాన్యత ఇచ్చారని తెలిపారు. జ్యోతిబాపూలే స్థాపించిన "సత్యశోధన" ద్వారా దేశవ్యాప్తంగా మహిళా విద్య, సంఘసంస్కరణల పై అవగాహన కల్పించారని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు . మహిళకు విద్య ఉన్నప్పుడే సామాజిక సమస్యలు తొలగిపోతాయని, సమాజాన్ని ఎదిరించి మహిళలను చదివించి విద్యాలయాలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి ఆమె పాటుపడ్డారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ,ఆత్మ రక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, దుదుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి ,వెంకటేశ్వర్లు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## సావిత్రిబాయి స్ఫూర్తిని ప్రతి విద్యార్థిని అందుకోవాలి



**నల్గొండ టౌన్ జనవరి ౦3, ప్రభాత వార్త:** భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాల మహిళా సాధికారికత విభాగం, ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. స్త్రీ విద్య కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. చదువుకోవడమే నేరంగా పరిగణించే రోజుల్లో, ఎన్నో అవమానాలను భరిస్తూ ఆమె విద్యావంతురాలై, వేల మందికి విద్యాదానం చేశారని గుర్తుచేశారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా రంటే దానికి ఆమె వేసిన పునాదులే కారణమని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి డా. మునిస్వామి, అక్కడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ డా. జి. భాగ్యలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటయ్య లతో కలిసి మహిళా అధ్యాపకురాళ్ళను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల నుండి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన డా. పి. రవికుమార్, డా. జ్యోత్స్న, డా. వై వి ఆర్ ప్రసన్నకుమార్, డా. మునిస్వామి, డా. భట్టు కిరీటం, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

# నో హెల్మెట్ నో పెట్రోల్, నిబంధనను బంక్ యజమానులు కఠినంగా అమలు చేయాలి

## గుడిపల్లి ఎస్సై డి నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి,౦3 జనవరి, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి. హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పొయ్యవద్దని గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు తెలిపారు. శనివారం నాడు పెట్రోల్ పంప్ యజమానులతో గుడిపల్లి పోలీస్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా గుడిపల్లి ఎస్సై డి నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా బంక్ లోకి వచ్చిన వారికి పెట్రోల్ పోయవద్దని బంకు నిర్వాహకులను ఆదేశించారు, నో హెల్మెట్ నో పెట్రోల్ఖి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని నిర్వాహకులకు ఆయన కోరినారు, ఉమ్మడి పీఏ పల్లి గుడిపల్లి మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిబంధనలో ముల్లంగించినట్లైతే నిర్వాహకులపై, వాహనదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

# నల్గొండ మున్సిపల్ వార్డుల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**నల్గొండ టౌన్ జనవరి 03, ప్రభాతవార్త:**



నల్గొండ మున్సిపాలిటీ వార్డు నెంబర్-28 (శ్రీకృష్ణ నగర్) లో ఉదయం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సమస్యలపై స్థానికులతో ముఖాముఖి చర్చించారు. నిసిపాలిటీ ద్వారా నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాపై సమగ్ర ఆరా తీశారు. పారిశుధ్యం, మురికి కాలువల పరిశుభ్రతను ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించారు. ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని శానిటేషన్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు చేశారు. వీధుల్లో చెత్త వేస్తే కఠినంగా జరిమానాలు విధించాలని మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. మోతికుంట బండ్ పునరుత్తేజానికి చర్యలు ప్రారంభం. అమృత్-2 పథకం కింద మోతికుంట బండ్ పునరుద్ధరణకు చర్యలు. న్సిపాలిటీలో చేపడుతున్న పారిశుధ్య అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ వివరించారు.

## నేటి తరానికి వెలుగునిచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

రామన్నపేట,జనవరి 3 ప్రభాతవార్తేశంలో

తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారని గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు.మండలంలోని పల్లివాడ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు చదువు అనేది నేరంగా భావించబడిన పరిస్థితుల్లో,ఆమె ధైర్యంగా విద్యను ఆయుధంగా చేసుకొని సమాజాన్ని మార్చడానికి ముందుకు వచ్చారని అన్నారు.నేటి విద్యార్థులు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అంతకుముందు కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. కామినేని



నుండి కంటి డాక్టర్లు మరియు బోన్స్ సంబంధించిన డాక్టర్లు జనరల్ వైద్యనిపుణులు మెగా హెల్త్ క్యాంప్ లో పాల్గొని బీ.పీ షుగర్ ఉన్నవాళ్లకు టెస్టులు నిర్వహించి వివిధ రకాల ఆపరేషన్ లు అవసరం ఉన్నవాళ్లను సోమవారం కామినేని తరలిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పావిరాల మత్స్యగిరి, వార్డు మెంబర్లు కంబాలపల్లి మధు, గట్టు ఉపేందర్,కర్రె లావణ్య, జనపాల కవిత, నరసింహ కర్రె శ్రీనివాస్, బెలిజ నరసింహ, కంకణాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తండాలకు బస్సు సౌకర్యం తిరిగి ఏర్పాటు చేయాలి

బీబీనగర్ జనవరి 3 ప్రభాతవార్త:

మండలంలోని బట్టుగూడెం నుండి రాముని గుండ్ల తండా, గోపగాని తండా, గన్నె తండా, కొక్క తండా, ఎర్రబెట్టి తండా వరకు గతంలో నడిచిన బస్సు ను తిరిగి ప్రారంభించాలని శనివారం యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కు రాముని గుండ్ల తండ సర్పంచ్ బానోత్ గోపీనాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇంద్రియాల శివారెడ్డి గూడెం నడిపే బస్సు లు ఉదయం సాయంత్రం మా తండాలకు వచ్చేదని కరోనా సమయం నుండి బస్సు నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో నడిచిన విధంగా



బస్సు ను ఉదయం సాయంత్రం తండాలకు వచ్చే విధంగా బస్సు ను పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపినట్లు తెలిపారు.

## చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి

బీబీనగర్, జనవరి 3 ప్రభాతవార్త:

చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలని సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో శనివారం అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బింగి అలివేలుమంగ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చేర్పించిన చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషక విలువలతో కూడిన ఆహారం అందించడంతోపాటు, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని




జడ్పీ సీఈవో శోభారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని రాయరావు పేట అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ బొర్ర రమేష్ సందర్శించారు.

## సర్పంచ్ లకు తన సన్మానం చేసిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం



బీబీనగర్, జనవరి 3 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన వివిధ గ్రామాల సర్పంచ్ కు, ఉప సర్పంచ్ కు శనివారం మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బండారు ఆగమయ్య గౌడ్, నేరేళ్లపల్లి ఆంజనేయ శర్మ, డాక్టర్ సత్యనారాయణ, లింగారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) రాష్ట్ర నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదాన్ని కలెక్టర్‌కు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంఆర్‌పీఎస్ నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆత్మీయంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు చల్లూరి యాదగిరి, గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


వలిగొండ జనవరి 3 ప్రభాతవార్త



:మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహనీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రథమమహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజా ప్రంట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్, దేగల అంజయ్య, సలిగంజి భిక్షపతి, పోలేపాక యాదయ్య, పిట్టల అంజయ్య, గొలుసుల మల్లేష్, శీలం స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో శోభనాద్రిపురంలో శ్రమదానం

రామన్నపేట, జనవరి 3 ప్రభాతవార్త



మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో శనివారం సర్పంచ్ కంచి మధుసూదన్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధుల్లో శ్రమదానం చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యతనిస్తూ అలాగే గ్రామంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కామల మల్లేష్, వార్డు సభ్యులు ముకాముల సతీష్, చిత్రకంటి సునీత, జంగిలి రమణ,ఎండి లతీఫ్, తాడూరి అంజమ్మ, కంచి కుమారస్వామి, కంచి స్వామి, దేశోజు శ్రీనివాసచారి, గంగదారి పద్మ, కార్యదర్శి మామిడాల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుఢ్యానికి మానసికోలాసానికి ఉపయోగపడతాయి

సర్పంచి గరెక సత్యనారాయణ

రామన్నపేట జనవరి 3ప్రభాతవార్త



యువతకు దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రామన్నపేట సర్పంచ్ గారికె సత్యనారాయణ తెలిపారు. గరికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు మార్గాలను అనుకరించకుండా క్రీడలను ప్రోత్సహిస్తూ రాబోయే భావితరాలకు దిక్సూచిగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,నాయకులు జిల్లా వెంకటేష్, ఎండి నాసర్ బొడ్డు సురేందర్ మోటె రమేష్, అన్వర్, కోట సుధాకర్, మోటె మహేష్, గరిక శేఖర్,కొమ్ము శేఖర్, అజార్,బండ లింగస్వామి, డేవిడ్ శేఖర్,రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన మహిళ సావిత్రీ భాయి పూలె

**మాడుగులపల్లి, జనవరి 03(ప్రభాత వార్త**

సావిత్రి భాయి పూలె 195 జయంతి ని పురస్కరించుకొని కల్వలపాలెం గ్రామ ప్రాథమిక పాఠశాల లో, విద్యార్థుల నడుమ సావిత్రి భాయి చిత్రపటానికి పూలమాల వేసిన, సర్పంచ్ చిట్యాల సునీత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, బాలికల చదువుకు అహర్నిశలు కృషి చేసిన మాతృ మూర్తి, సంఘ సంస్కర్త, మహిళా లోకానికే ఆదర్శమూర్తి అయిన,సావిత్రి భాయి పూలెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఆడపిల్ల చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని,మహిళాలోకానికే ఆదర్శంగా నిలవాలని మాట్లాడారు. కార్యక్రమం



లో కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులున్నారు

## హెల్మెట్ ఉంటేనే బైక్ కి పెట్రోల్

.రహదారి భద్రత వారోత్సవాల్లో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త**

నో హెల్మెట్... నో పెట్రోల్.... అని మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం మిర్యాలగూడలో పెట్రోల్ బంకుల యజమానుల సమావేశంలో ఎం వి ఐ సతీష్ తో కలిసి డీఎస్పీ మాట్లాడారు. మిర్యాలగూడలో ఇక నుండి హెల్మెట్ ఉంటేనే టు వీలర్ వాహనదారులకు పెట్రోల్ అందించాలని బంకు నిర్వాహకులకు సూచించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలు బారినపడి అధిక సంఖ్యలో మరణిస్తున్నట్లు నివేదిక లు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. హెల్మెట్ లేక పోవడం వలన కింద పడిన వాహన దారులు తలలు పగిలి చనిపోతున్నారని చెప్పారు. హెల్మెట్ ధరించని కారణంగా జరుగుతున్న మరణాలను నిరోధించడానికి నో హెల్మెట్ నో పెట్రోల్ నినాదంతో ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం



జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణకు పెట్రోల్ బంక్ నిర్వాహకులు, వాహనదారులు హెల్మెట్ లు ధరించి సహకరించాలని కోరారు. ఇక నుండి టూవీలర్లు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించి పెట్రోల్ పొందాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, సిఐలు జెట్టి సోమ నరసయ్య, నాగభూషణరావు, పిఎన్ డి ప్రసాద్, ఏ ఎన్ వి ఐ సతీష్, ఎస్సైలు రాంబాబు, కృష్ణయ్య, మలికంటి లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్, పెట్రోల్ బంక్ ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలి



సర్పంచ్ చంద్రశేఖర రావు మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలని ఊట్లపల్లి గ్రామ సర్పంచ్ కొనకంచి చంద్ర శేఖర్ రావు కోరారు. శనివారం గ్రామ పంచాయితి కార్యాలయంలో ఇందిర మహిళా శక్తి పథకం కింద మంజూరైన చీరలను మహిళా సంఘాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పొదిల నరేష్, ఉపసర్పంచ్ మాతంగి రవి, మహిళా సంఘాల సభ్యులు వెంకటరమణ, జయమ్మ, ప్రభావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**మిర్యాలగూడ, జనవరి3. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రామలక్ష్మమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ జక్కుల రమణమ్మఎల్లయ్య యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం దహన సంస్కారాలకు హాజరైన బంధుమిత్రులకు, కుటుంబ సభ్యులకు భోజన వసతి సౌకర్యం కల్పించారు. సర్పంచ్ దాతృత్వాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత చివరి కార్యక్రమంలో తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెట్టి లింగయ్య, మాజీ సర్పంచ్ దొండ రామరాజు యాదవ్, బొద్దుపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ తలకొప్పుల సైదులు, గుండెబోయిన నరేందర్, కిరణ్, కోటయ్య, ఎస్ కె జానీ. సైదులు, శ్రీను, ఇసాక్,సతీష్,అంజి తదితరులున్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, జనవరి 3. ప్రభాతవార్త:**



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, విద్యావేత్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవితో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు అజ్ఞానంతో మగ్గిపోతున్న తరుణంలో అక్షర జ్ఞా న జ్యోతిని వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, దిలావర్ పూర్ సర్పంచి బెజ్జం సాయి, మాల మహానాడు నాయకులు ఎర్రమల దినేష్, పెరుమాళ్ళ ధనమ్మ, మీసాల జగదీష్, స్వర్ణలత, చిత్రం ఉమ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**మిర్యాలగూడ, జనవరి 3 ప్రభాతవార్త**

భారతదేశ గొప్ప సంఘసంస్కర్త మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సాకేత జూనియర్ కళాశాల డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, తుమ్మలపల్లి హనుమంత రెడ్డి లు అన్నారు. శనివారం స్థానిక సాకేత బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి వక్తగా హాజరైన ఉదయ మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలను రూపుమాపడానికి బాలిక విద్యకి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్తని అన్నారు. గ్రంథాలయ ఉద్యమ నేత కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పూణేలో మొట్టమొదటిసారిగా బాలిక పాఠశాల స్థాపించి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని, ఎన్నో అవమానాలను భరించి సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలను రూపుమాపడానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎన్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త



## రక్తదాన శిబిరం ఏర్పాటు

**మాడుగులపల్లి, జనవరి 03(ప్రభాతవార్త**




భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని,బడుగు, బహుజన మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి,ఆడపిల్ల చదువుకు అహర్నిశలు కృషి చేసిన,మహిళాలోకానికే ఆదర్శవంతమైన మహిళ జనవరి 03,సావిత్రి భాయి పూలె జయంతి సందర్భంగా, ఆపద్బాంధు ఫౌండేషన్ సహకారం తో, కన్నెకల్ గ్రామ సర్పంచ్ సర్నాలా నాగరాజు ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అత్యవసర స్థితిలో వారి ప్రాణాలను కాపాడటానికి, ముందస్తుగా రక్త నిలువ కేంద్రాలలో ముందస్తుగా నిలువ చేసి అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడుటకు ఎంతో దోహదం చేస్తాయని, ఇలాంటి శిబిరాలలో యువత ముందుకు రావడం మంచి పరిణామం అని ఫౌండేషన్ సభ్యులు శివ సాయి, నరేష్ లను అభినందించారు.

## రైతులు అనుబంధ రంగాలలో రానించాలి



**మాడుగులపల్లి, జనవరి 03(ప్రభాత వార్త**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా, దాచారం గ్రామానికి చెందిన రైతు భూపతి రెడ్డికి, డీఆర్డీఏ ద్వారా మంజూరైన చేప పిల్లలను,శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ వంశీదర్,ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి.ఫిష్ పాండ్ లో వదిలారు.ఈ సందర్భంగా, ఎంపిడిఓ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను, వినియోగించు కొని అదనపు ఆదాయామార్గాలను ఎంచుకోవాలని, వ్యవసాయ అనుబంధ ఆదాయ మార్గాల పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**మిర్యాలగూడ, జనవరి3. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రామలక్ష్మమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ జక్కుల రమణమ్మఎల్లయ్య యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం దహన సంస్కారాలకు హాజరైన బంధుమిత్రులకు, కుటుంబ సభ్యులకు భోజన వసతి సౌకర్యం కల్పించారు. సర్పంచ్ దాతృత్వాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత చివరి కార్యక్రమంలో తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెట్టి లింగయ్య, మాజీ సర్పంచ్ దొండ రామరాజు యాదవ్, బొద్దుపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ తలకొప్పుల సైదులు, గుండెబోయిన నరేందర్, కిరణ్, కోటయ్య, ఎస్ కె జానీ. సైదులు, శ్రీను, ఇసాక్,సతీష్,అంజి తదితరులున్నారు.

# వివాదాస్పదంగా పైప్ లైన్ నిర్మాణం

**పనులను అడ్డుకున్న రైతులు**

**కాల్వ కట్టను తొవ్వి నిర్మించడం పట్ల రైతుల ఆగ్రహం**

**పైప్ లైన్ నిర్మాణంతో జాన్ పాడ్ మేజర్ కాల్వకట్టకు ప్రమాదం**







**గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :** మండలంలోని ఎల్బీనగర్ గ్రామ వద్ద ఉన్న జాన్ పాడ్ మేజర్ కాల్వ కట్టను తవ్వి పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నారని ఎల్బీనగర్ గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నేరేడుచర్ల మున్సిపాలిటీ అధికారులు కాలువ కట్టను త్రవ్వి పైప్ లైన్ నిర్మించడం ఏమిటని వారు ప్రశ్నించారు. రైతుల మాటలు లెక్కచేయకుండా పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టడంతో పనులను నిలిపి వేయాలంటూ రైతులు అడ్డుకున్నారు. నేరేడుచర్ల పట్టణం లో తాగునీటి అవసరాల కోసం ఎల్బీనగర్ శివారులోని రాచగట్టు పై ఉన్న భగీరథ నీటి ట్యాంక్ నుంచి పైపులైన్ ద్వారా అందించేందుకు పనులు చేపట్టారు. వేసవి కాలంలో అయితే పంట పొలాల నుంచి నేరుగా నేరేడుచర్ల పట్టణానికి పైపులైన్ ఏర్పాటు చేస్తే దూరం తగ్గటమే కాకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని రైతులు తెలిపారు. అలా కాకుండా ఇప్పటికిప్పుడు కాలువ కట్టను తొవ్వి పైప్ లైన్ నిర్మించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీక్ అయితే కాలువ కట్టకు ప్రమాదం అని దీంతో కాలువకు అనుకొని ఉన్న పంట పొలాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఎల్బీనగర్ నుంచి దర్శించర్ల వెళ్లే రహదారి కి నిధులు మంజూరు చేయించాలని మంత్రికి విన్నపం కూడా చేశామని, ఇలాంటి సమయంలో కాలువ కట్టతో పాటు దర్శించర్ల కు వెళ్లే రహదారుని సైతం తవ్వి పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నారని వారు తెలిపారు. ఇలా రోడ్డు మధ్యలో పైప్ లైన్ వేస్తే నిధులు మంజూరై తారు రోడ్డు నిర్మిస్తే ఇబ్బంది అవుతుందని ఇదేమి అధికారులు పట్టించుకోకుండా ఎవరితో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా పైపులైన్ నిర్మాణాన్ని చేపడుతున్నారని రైతులు తెలిపారు. ఈ విషయంపై ఎన్ఎస్పి అధికారులకు ఫిర్యాదు చేయగా తమ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపినట్లు రైతులు పేర్కొన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ అధికారులు పైపులేని నిర్మించే ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదం లేకుండా జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉండగా అదేమీ పట్టించుకోకుండా ఎవరిని లెక్క చేయకుండా ఇష్టానుసారంగా దూర మైనప్పటికీ కాల్వకట్ట తవ్వి పైపులైను నిర్మించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పైపులైన్ నిర్మాణం పనులు ఆపకుంటే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని, పనులను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. కాల్వకట్టకు ప్రమాదం పొంచి ఉన్న విషయం తెలిసినప్పటికీ నిర్మాణ పనులు చేసి చేతులు దులుపుకునే విధంగా అధికారులు వివరించడం సరైంది కాదని రైతులు తెలిపారు. కాల్వ కట్ట కింద ఎన్ఎస్పి శాఖ పరిధిలో ఉన్న స్థలంలో నిర్మించేందుకు అవకాశం ఉన్నప్పటికీ కావాలని కాల్వకట్టను తవ్వి పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నారని ఎల్బీనగర్ గ్రామ రైతులు పాశం నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ పెండెం గోవింద్, కొప్పిశెట్టి సత్యనారాయణ, పిల్లి అంజయ్య, నలబోలు వెంకటరెడ్డి, సామల సైదిరెడ్డి ఆరోపించారు.

**ఎన్ఎస్పి ఏఈ వివరణ :**

ఈ పైప్ లైన్ నిర్మాణపు పనుల విషయంపై ఎన్ఎస్పి జేఈ నవీన్ మాట్లాడుతూ కాలువ కట్టను తవ్వి పైప్ లైన్ నిర్మించేందుకు నేరేడుచర్ల మున్సిపాలిటీ అధికారులకు ఎన్ఎస్పి శాఖ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. పైపులైన్ నిర్మాణ పనుల కోసం ఎన్ఎస్పి శాఖకు అనుమతుల కోసం దరఖాస్తు చేశారని కానీ ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. కాలువ కట్టను తవ్వకుండా కాలువ కట్ట పరిధిలో ఉన్న ఎన్ఎస్పి భూమిలో పైప్ లైన్ నిర్మాణం జరుపుకోవచ్చని సూచించినట్లు తెలిపారు. నిర్మాణ పనులను రైతులు అడ్డుకొని ఫిర్యాదు చేయడంతో పరిశీలించి పనులను ఆపాలని ఆదేశించినట్లు తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

**నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త**



తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతిని నేరేడుచర్లలో శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, బీసీ, ఎస్ సి,ఎస్ టి మైనార్టీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, బొడ్డుపల్లి సుందరయ్య, మర్రి నాగేశ్వరరావు, ఇంజమూరి మల్లయ్య, జింకల బాస్కర్, బండి శ్రీనివాస్ యడవల్లి అరుణ్ ,శ్రీకాంత్, పున్నయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వేదమంత్రాలతో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞం

**నేరేడుచర్ల జనవరి 3 ప్రభాతవార్త**



ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా 19వ రోజు శనివారం నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా పూజా కార్యక్రమాల నిర్వహించారు, వేకువజాముననే ఆలయ పూజారి బృందావనం శ్రీరామనరసింహ తేజ, వేద పండితుడు నరసింహాల ఆధ్వర్యంలో తిరుప్పావై19వ పాశురం పఠించారు, అనంతరం ఆలయ ఆవరణలో లోని మంటపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో ప్రతిరోజు జన్మ నక్షత్రం నామ నక్షత్రం ప్రకారం నిర్వహించే శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞాన్ని వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమాలలో ఆల కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ మధుసూదన్, రాచకొండ నాగ మాధవరావు రావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, మాశెట్టి సైదయ్య, బాల వెంకటేశ్వర్లు, గెల్లీ లక్ష్మీనారాయణ, గరిణెప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయిపూలే ఆశయాలను అమలుచేయాలి

**మేళ్ళచెరువు జనవరి 03 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జరిగిన సావిత్రి బాయిపూలే జయంతి కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆశయాలను అమలుచేయాలని బాలికలు విద్యా రంగంలో ముందుండాలని శ్రద్ధగా చదువుకొని ఉన్నతస్థాయికి ఏదగాలని కోరారు. ఈ సంధర్భముగా మహిళా ఉపాధ్యాయు లను సర్పంచ్ సత్కరించారు. తదుపరి పాఠశాల తరపున సర్పంచ్ను సత్కరించారు. మండలంలోని అన్ని పాఠశాలలో మహిళా ఉపాద్యాయ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ప్రధానోపాద్యాయులు వేనేపల్లి నరసింహారావు, ఉపాద్యాయులు నాయని నాగేశ్వరరావు, కాసర్ల రమేశ్, ఒరుగంటి వాసవి, ధారవత్ శృతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల చదువుకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలే

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, ప్రభాతవార్త :**



దేశంలో మొదటి మహిళా ఉపా ధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళల విద్య అభివృ ద్ధికి కృషి చేయడం జరిగిందని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం హుజూర్ న గర్ లో దివంగత సావిత్రిబాయి పూలే 195వ జయంతి సంద ర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ విద్య తోనే సమాజంలో మార్పు వస్తుం దని నమ్మి ఆ దిశ గా సావిత్రి బాయి పూలే కృషి చేయడం జరి గిందన్నారు. సావిత్రి బాయి పూ లే స్ఫూర్తితో మహిళల సాధికా రికత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురా లు పశ్య పిచ్చమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షు రాలు దేవరం సుజాత, వీరమ్మ సిగినం, అరుణ, వెంకట మ్మ, పశ్య సారిక, లక్ష్మి, విమల మ్మ, వెంకటమ్మ, రాధ,ఎస్ కే జాన్ బి, పుల్లమ్మ, అరుణ, ఎస్ కే మీరాభి, ఎస్కే ఫాతిమా,లక్ష్మమ్మ, మంగమ్మ, సోమగాని వెంక టమ్మ, మాధవి,పుల్లమ్మ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

....... బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**నేరేడుచర్ల జనవరి 3 ప్రభాతవార్త** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల లో గెలుపే లక్షయంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి నాయకులకు కార్య కర్తలకు పిలుపునిచ్చారు, శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే మున్సి పల్ ఎన్నికలను పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వాటికి బిజెపి మాత్రమే పరిష్కారం చూపగలదని నమ్మకం కలిగించాలన్నారు, ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడమే లక్షయంగా సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామన్నారు, ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిలకరాజు కరుణాకర్, జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డివిజయ భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి, వురిమళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పారెపల్లి అశోక్, చెరుకు రాము, బూత్ అధ్యక్షులు మల్లిరెడ్డి రఘునాథరెడ్డి, నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, గూడూరు చంద్రయ్య, మహిళా కార్యకర్తలు బుస్స విమల, ఏచూరి కృష్ణవేణి , నాగమణి తదితరులు పాల్గొన్నారు

# థాయిలాండ్ ఇన్వెంటర్ డేలో చింతకింది మల్లేశం

## గ్లోబల్‌కు ఆలేరు వాసి:

**ఆలేరు, జనవరి 3, ప్రభాతవార్త :**

థాయిలాండ్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఇన్వెంటర్ డే - 2026 అంతర్జాతీయ కార్యక్రమానికి ఆలేరు పట్టణానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం ఎంపిక కావడం స్థానికంగా హర్షాతిరేకాలకు కారణమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాల నుంచి గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్స్ ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి నలుగురు, ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు గ్రాస్‌రూట్ ఇన్నోవేటర్స్ ఎంపికయ్యారని, పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రిగేడియర్ గణేశం ఆధ్వర్యంలోని పల్లె



సృజన సంస్థ ద్వారా ఎంపికైన ఈ ఇన్నోవేటర్స్, థాయిలాండ్‌లో జరిగే ఈ అంతర్జాతీయ స్థాయి ఇన్వెంటర్ డే కార్యక్రమంలో పాల్గొని తమ ఆవిష్కరణలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు పాల్గొననున్నాయి. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఆవిష్కరణలకు అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించే అవకాశం లభించడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలుస్తోంది. గ్రామాల అవసరాల నుంచి పుట్టిన ఆలోచనలు గ్లోబల్ లెవెల్ సమ్మిట్‌లో ప్రదర్శించబడటం తమ జీవితాల్లో అరుదైన అవకాశమని ఎంపికైన ఇన్నోవేటర్స్ అభిప్రాయపడ్డారు. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన గౌరవనీయులు బ్రిగేడియర్ గణేశం గారికి, పల్లె సృజన సంస్థకు, అలాగే ఆర్థికంగా సహకరించిన శ్రేయోభిలాషులందరికీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆవిష్కరణలకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించి, దేశ ప్రతిష్ట మరింత పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో ఉన్న అసమానతలు, కులవివక్ష ,అంటరానితనం మహిళలకు సమాన హక్కులు కావాలని గళమెత్తారని అన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని ,చదువు అంటే



ఏమిటో కూడా తెలియని పరిస్థితిలో ఉద్యమం కు నాయకురాలిగా ఎదిగారని, ఈ దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అణగారిన వర్గాలకు సేవలందించారని అన్నారు. చదువు ద్వారా మాత్రమే మనుషులు నిజమైన స్వేచ్ఛను పొందవచ్చని నిరూపించారని అన్నారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్ , కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత ,విజయ్ కుమార్ ,కరుణాకర్ రెడ్డి, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు దత్తాయి పల్లి గ్రామంలో..................... తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను సర్పంచ్ జేరుపోతుల కర్ణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే కొన్ని వ్యాధులు దూరం

**రాజాపేట జనవరి 3 ప్రభాతవా**

గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే కొన్ని వ్యాధులు దరి చేరవని జాల గ్రామ సర్పంచి గంధమల్ల నవనీత నర్సింలు అన్నారు. శనివారం జాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. చీపురుల పట్టి వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప



సర్పంచ్ కల్లూరు లావణ్య కరుణాకర్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. సర్పంచ్ గంధమాల నవనీత నర్సింలు ఉప సర్పంచ్ లావణ్య కరుణాకర్ . కొన్యాల పరమేశ్వర్ రెడ్డి . కొండ ముత్యం రెడ్డి . ఠాకూర్ భగత్ సింగ్ . దొమ్మాట లక్ష్మి . కొండం ధనలక్ష్మి . కొల్లూరు సౌజన్య . పారుపల్లి సత్తిరెడ్డి పారిశుద్ధ్య పనుల్లో భాగస్వాములయ్యారు.

## దీపారాధన దాత ను సన్మానించిన ఆలయ కమిటీ

**రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త**



రాజపేట మండలం రఘునాథపురంలోని కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని శనివారం ఆరుద్ర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని రఘునాథపురం వాస్తవ్యులు ఆలయ దాత ఆలయానికి నిత్య దీపారాధనకు నూనె సమర్పణ చేసిన పొట్టబత్తిని మల్లికార్జున్ లను సత్కరించారు. సతీ సమేతంగా ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిత్య దీపారాధన కు నూనెను ఆలయ కమిటీ సభ్యుల భక్తుల సమక్షంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కు అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు మల్లికార్జున్ గీత దంపతులను శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు మల్లికార్జున్ గీతా దంపతులను సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి ,



**రాజాపేట, జనవరి 3 ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి సేవలు అన్నింటిని ప్రతి ఒక్క అర్హులైన ప్రతి ఒక్క గర్భిణీ బాలింత పిల్లలు అందరూ కూడా సక్రమంగా సద్వినియం చేసుకోవాలని సర్పంచ్ కోయ మధు అన్నారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడి కేంద్రం 1 సెంటర్ పరిధిలో టీచర్ రేపాక భాగ్యలక్ష్మి తో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించిన తదనంతరం అంగన్వాడి కేంద్రంలో ప్రతి నెల మొదటి శనివారం నిర్వహించే విలేజ్ పోషణ లో పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న సేవలు అన్నింటిని ప్రతి ఒక్క అర్హులైన ప్రతి ఒక్క గర్భిణీ బాలింత పిల్లలు అందరూ కూడా సక్రమంగా సద్వినియం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క బరువులు తుంచి వారి యొక్క స్థితులను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నమల కేదారీ సెక్రెటరీ సాయిలు, వార్డు సభ్యులు, ఏఎన్ఎం అనిత ఆశ వర్కర్లు కృష్ణ లీల జయశ్రీ లక్ష్మీప్రసన్న తల్లులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు



**తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు కోనాపురం ,గంధ మల్ల ,మాదాపురం, చిన్న లక్ష్మాపురం, దత్తాయపల్లి, వాసాలమర్రి ,కొండాపురం, వెంకటాపురం, బిలియా నాయక్ తండ, మల్కాపురం మోతీరాం తండా గ్రామాల్లో శనివారం సర్పంచుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 7 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో ,గ్రామవీధులన్నీ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సోమల వెంకటేశం ,చాడ కర్ణాకర్ రెడ్డి, బొత్త రాములు, సీత రాజు, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, జేరిపోతుల కర్ణాకర్, దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్,కర్రె మాధవి కరుణాకర్, గుగులోతు మోతిరామ్,ధరావత్ కామీలి, సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కు సహకరించాలి



**తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త**

మండలంలోని ప్రతి గ్రామంలో బిఎల్ఓ ల ద్వారా ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ఎస్ ఐ ఆర్ జరుగుతుందని అందుకు ఓటర్లు సహకరించాలని డిప్యూటీ తహసిల్దార్ కల్పన అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెరిఫికేషన్ ,బోగస్ ఓట్లు ఉండకూడదని తమ తమ గ్రామాల్లో ఓటర్లందరూ బిఎల్ఓ ల వద్ద ఉన్న ఓటర్ లిస్ట్ లో తమ పేరు వెరిఫికేషన్ చేసినారా లేదా చూడాలని, కుటుంబంలో ఉన్న ఓటర్లను వారి కుటుంబ యజమానితో కల్పినారా లేదా అనే విషయమై తప్పకుండా బిఎల్ఓ ల వద్ద సరిచూసుకోగలరని అన్నారు. గ్రామాల్లో నుండి ఆడపిల్లలు పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళ్లిన వారి పేర్లు కూడా ఇక్కడ ఉన్న తల్లిదండ్రులతో ఓటర్ కార్డు నెంబర్ ద్వారా బిఎల్వోలు కలుపుతారని, వేరే గ్రామం నుండి పెళ్లి అయి మన గ్రామంలోకి వచ్చిన కోడళ్ళు వారి ఓటర్ లిస్ట్ కార్డు వారి తల్లిదండ్రులకు పంపించి వారి తల్లిదండ్రుల వద్ద వారి కుటుంబంలో కల్పవలసి ఉంటుందని అన్నారు. ఇట్టి విషయాలు బిఎల్ఓ ద్వారా తెలుసుకొని ఓటర్లందరూ ఓటర్ లిస్టులో తమ తమ పేర్లను సరిచూసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, బిఎల్ఓ లు పాల్గొన్నారు

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.

**తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవా ర్త**

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు, శనివారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొల్లా సత్యనారాయణ ఆర్వీఎం లక్ష్మక్కపల్లి దవాఖానలో సయాటికా వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో పరామర్శించారు. సత్యనారాయణకు మనోధైర్యాన్ని కల్పిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పార్వతి చిన్న నాయక్ ,వార్డు సభ్యులు రమావత్ నరేష్ ,దూబల నవీన్ రెడ్డి ,దూబల కిష్టారెడ్డి ,మోత్కుపల్లి రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సమస్యలపై ఎంఎల్సీ కవితకు వినతి

**జాజిరెడ్డిగూడెం జనవరి 03 (ప్రభాత వార్త)**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని కేజీబీవీ పాఠశాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ పాఠశాల పరిశీలనకు వచ్చిన ఎంఎల్సీ కల్వకుంట్ల కవితకు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, కేజీబీవీ పాఠశాల సమస్యలపై అనేకసార్లు ఆందోళనలు, నిరసనలు నిర్వహించి కలెక్టరేట్‌లో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వర్షాలు వచ్చిన సమయంలో మాత్రమే అధికారులు పాఠశాలలను సందర్శించి సెలవులు ప్రకటించడం తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. కేజీబీవీ పాఠశాల సమస్యల పరిష్కారానికి అధికారులు పై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం చేయాలని ఎంఎల్సీ కవితను కోరారు. ష్ ం పాల్గొన్నారు.



## పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చు

అల్ఢాస్ భరత్ కుమార్‌మొదటిబహుమతి,సాధించాడు.ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు.

**సూర్యాపేట, జనవరి 03, ప్రభాతవార్త:**

మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల,గురుకుల సంక్షేమ విద్యాలయాల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయిలో ,హైదరాబాద్, షాద్నగర్ లో జరిగిన శారమిత్రి సాంస్కృతిక కార్యక్రమం లో ,భాగంలో సీనియర్ విభాగం నుండి,మిమిక్రీలో ఆత్మకూర్ మండల కేంద్ర లో నీ ,గురుకుల సంక్షేమ విద్యాలయా నుండి 10వ తరగతి విద్యార్థి అల్ఢాస్ భరత్,కుమార్,పాల్గొని,మొదటిబహుమతి,సాధించాడు. మిమిక్రీ విభాగంలో,మొదటి బహుమతి సాధించిన భరత్ కుమార్ ను.పాఠశాల



ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు, . భరత్ కుమార్ ని అభినంది మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాబృందం,తదితరులున్నారు.

## వినియోగదారుల మన్నలను పొందాలి

**మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట టౌన్, జనవరి 03, ప్రభాతవార్త:**



వినియోగదారులకు మెరుగైన సేవలను అందించి వారి మన్నలను పొందాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాని మొబైల్స్ అండ్ యాక్సెసరీస్ రీ మోడలింగ్ నూతన షాపును శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల మన్నలను పొందినప్పుడు సంస్థలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. అనంతరం నిర్వాహకులు దేసోజ్ రవీంద్ర చారి, కళ్యాణి మాట్లాడుతూ. 20 సంవత్సరాల అనుభవంతో మొబైల్ అండ్ యాక్సెసరీస్, మొబైల్ సర్వీసెస్ షాపు నడుపుతున్నానని అన్నారు. ఐఫోన్ కు సంబంధించిన అన్ని రకాల సర్వీస్ లను మొబైల్ షాప్ లో అందిస్తున్నామని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా వినియోగదారులు తమ పట్ల ఉంచిన నమ్మకం విశ్వాసంతో ముందుకు సాగుతున్నామని, అదేవిధంగా ఇప్పుడు కూడా కస్టమర్లు ఆదరాభిమానాలను అందించాలని కోరారు. చక్కని నాణ్యతతో సరసమైన ధరలలో నైతికతతో మొబైల్ సేవలు అందించడంలో నాని మొబైల్స్ ఎల్లప్పుడు కూడా ముందుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మిత్రులు, బంధువులు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకటనారాయణ గౌడ్, గండూరి ప్రకాష్, మారిపెద్ది శ్రీనివాస్, ఎర్రం శెట్టి ఉపేందర్, డాక్టర్ కృష్ణ బంటు, పర్వతం భరత్ కుమార్, మహంకాళి శివ, సాయి, నజీర్, పవన్, దారోజు ఉపేందర్, వీరబాబు, పవన్, చరణ్, చింటూ, పండు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి విద్యార్థుల మేధస్సుకు గుర్తింపు

**గుర్రంపోడు, జనవరి 03, ప్రభాతవార్త**



:గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆలోచనలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చుని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు. వారు రూపొందించిన "బియ్యంలోని వ్యర్థాలను వేరు చేసే స్వయం చాలిత నమూనా" రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు ఎంపికై అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాఠశాల స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక ప్రయోగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇదే తొలిసారి కావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.సాధారణంగా గృహిణులు బియ్యం వండే ముందు వాటిలోని రాళ్లు, పొట్టును వేరు చేయడానికి ఎంతో సమయం వెచ్చిస్తుంటారు. ఈ సమస్యకు పరిష్కారంగా విద్యార్థులు తమ మేధస్సుతో ఒక యంత్రాన్ని తయారు చేశారు. విద్యుత్ సహాయంతో నడిచే ఈ పరికరం, బియ్యంలోని వ్యర్థాలను అతి తక్కువ సమయంలో వేరు చేసి స్వచ్ఛమైన బియ్యాన్ని అందిస్తుంది. విద్యార్థుల ఈ వినూత్న ఆలోచనను ఎంపిక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు. విజయలక్ష్మి ్మ.. గైడు.టీచర్ శ్రీనివాస్. మాట్లాడుతూ.. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి ఈ ప్రయోగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మార్గదర్శక ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషితోనే ఈ విజయం లభించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత కీర్తిని చాటాలని ఆకాంక్షి ంచారు. ఈ విజయం పట్ల గ్రామస్తులు, విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..

## ప్రత్యేక విస్తృత సవరణ ,ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ,వేగవంతంగా పూర్తి చేయాలి




**సూర్యాపేట, జనవరి 03, ప్రభాతవార్త:**

హైదరాబాద్ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫి రెన్స్ ద్వారా సమీక్షి స్తూ ప్రత్యేక విస్తృత సవరణ పురోగతి తక్కువ ఉందని, లక్ష్యాన్ని ఎంచుకొన్ని పని చేయాలని ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని బి ఎల్ ఓ లు ప్రతి రోజు 30 నుండి 40 ఎంట్రీస్ చేయాలని, హౌజ్ టూ హౌజ్ డేటా వెరిఫికేషన్ చెయ్యాలి అన్నారు. అనంతరం జిల్లాలోని ఈ ఆర్ ఓ లు,ఏ ఈ ఆర్ ఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించి,స్పెషల్ ఇంటెన్షివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించి,అర్హులైన ప్రతి పౌరుని ఓటరుగా నమోదు చేయడం,మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం,ద్వంద్వ నమోదులను గుర్తించి సరిదిద్దడం,పేరు, చిరునామా, వయస్సు వంటి వివరాల్లో ఉన్న తప్పులను సవరించడం, ఫొటోలలో తప్పులను సరిచేయడం జరుగుతుందని తెలిపారు.ఓటరు జాబితా సవరణకు సంబంధించి బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైన వివరాలను సేకరించాలని అలాగే బి ఎల్ ఓ లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు త్వరగతిన పరిష్కరించాలని కుల ఆదాయం లాంటి సర్టిపికెట్స్ ఆలస్యం చేయకుండా వెంటనే జారీ చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవ్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష,తహసీల్దార్ కృష్ణయ్య,సూపరింటిండెంట్లు సంతోష్ కుమార్, శ్రీలత రెడ్డి, సిబ్బంది తదితరులు హాజరైనారు.




## తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 03 (ప్రభాత వార్త):**

మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు కుంభం ప్రభాకర్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం రాకముందే బాలికలు, నిమ్న వర్గాల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనేక కష్టనష్టాలు భరిస్తూ బాలిక విద్యకు మార్గం చూపిన మహనీయురాలిగా ఆమెను కొనియాడి, ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు

**తుంగతుర్తి. జనవరి 3.(ప్రభాత వార్త):**

త్యాగమయి ,తొలి మహిళా ఉపాధ్యాయిరాలు సావిత్రిభాయి పూలె అని అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే195 జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వీధి నివాళులర్పించి మాట్లాడుతూ దేశంలో మహిళలకు విద్య తప్పనిసరి అని చెప్పి విద్య బోధించిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలేని అన్నారు. నాడు సమాజంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని మహిళా విద్యను ప్రోత్సహించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు గోపగాని రమేష్,ఉప్పుల నాగమల్లు,బొంకూరి మల్లేష్,గోపగాని వెంకటిశీన్న ,నల్లబెల్లి వెంకన్న, బొజ్జ సాయికిరణ్ ,మల్లికార్జున్ ,బొంకూరి సాయి,అన్నెబోయిన సురేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

**మోతె జనవరి 3 ప్రభాతవార్త**



భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు ,సంఘసంస్కర్త, సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పా ఠశాల ప్రధానోపాధ్యాయుడు నా యకపు పరమేష్ అన్నారు. శని వారం మండలం లోని రావి పహాడ్ ప్రాథమిక పాఠశాలలో సా విత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్యార్థులు ఆమె జీవితం నుంచి ప్రేరణ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు , పాల్గొన్నారు

## పాల్వాయి విద్యార్థుల మేధస్సుకు గుర్తింపు

**గుర్రంపోడు, జనవరి 03, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆలోచనలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చుని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు. వారు రూపొందించిన "బియ్యంలోని వ్యర్థాలను వేరు చేసే స్వయం చాలిత నమూనా" రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు ఎంపికై అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాఠశాల స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక ప్రయోగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇదే తొలిసారి కావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.సాధారణంగా గృహిణులు బియ్యం వండే ముందు వాటిలోని రాళ్లు, పొట్టును వేరు చేయడానికి ఎంతో సమయం వెచ్చిస్తుంటారు. విద్యార్థుల ఈ వినూత్న ఆలోచనను ఎంపిక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు. విజయలక్ష్మి ్మ.. గైడు.టీచర్ శ్రీనివాస్. మాట్లాడుతూ.. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి ఈ ప్రయోగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మార్గదర్శక ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషితోనే ఈ విజయం లభించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత కీర్తిని చాటాలని ఆకాంక్షి ంచారు.

# చౌటుప్పల్ వార్త



## బస్సుల సమస్యను పరిష్కరించాలని ఆర్టీసీ ఆర్ఎం కు మల్కాపురం సర్పంచ్ వినతి

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్టీసీ బస్సుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు శనివారం హైదరాబాద్ లోని కాచిగూడ ఆర్టీసీ రివిజనల్ మేనేజర్ సుధా ప్రమీల ను కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. దీనికి రీజినల్ మేనేజర్ సానుకులంగా స్పదించి అతి తోరలో మీ గ్రామానికి బస్సు లు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లుగా సర్పంచ్ నిరంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు కొత్త ఐలమ్మ



లింగయ్య యాదవ్, సుంకరి విజయ్ గౌడ్, పొట్లపల్లి శివశంకర్ గౌడ్, సంగెం నర్సమ్మ చంద్రయ్య, ఒంటెద్దు లక్ష్మమ్మ, మల్కాపూర్ గ్రామ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్, రామలింగేశ్వర స్వామి మాజీ చైర్మన్ కలగొని శ్రీధర్ గౌడ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ తదితర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్న గురువులను సర్పంచ్ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జెల్ల పవన్, వార్డు సభ్యులు పిల్లమరి సుజాత, కొయ్యడ గౌతమి, పిష్క సంజీవ, ఏల వరమ్మ,



మాదూరి నగేష్, ఎర్రగుంట మంగమ్మ, వనం శ్రీలత, గడ్డం అశోక్, పంచాయతీ కార్యదర్శి జెలందర్ రెడ్డి, మాది యాదయ్య, సాయి పిల్లమరి సునీత, వనిత, పావని, మాధవి, జెల్ల సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 3 పభాతవార్త**

సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్షి ్మ లింగస్వామి, కంకణాలగూడెం గ్రామ సర్పంచ్ పాలెం వీరేశంలను బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ మాట్లాడుతూ మహిళా విద్యే సమాజాభివృద్ధికి మూలమని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సత్తెమ్మ, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల



బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ బచ్చగోని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , సంస్థాన్ నారాయణపూర్ ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూర్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్రెడ్డి నరసింహ, వెంకం భాయ్ తండా సర్పంచ్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల లక్ష్మయ్య ,సురపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు , వివిధ సంఘాల నాయకులు, ఇటీవల ఎన్నుకోబడిన సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లాకప్ డెత్ చిత్రహింసల వల్లే కర్ల రాజేష్ మరణం

### సిట్ విచారణ జరిపించాలని డిమాండ్ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, ప్రభాతవార్త**

పోలీసులు చిత్రహింసలు వల్లనే కర్ల రాజేష్ మృతి చెందాడని



ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నా రు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పర్యటన సందర్భం గా ఆయన పట్టణంలోని సబ్ జైలు, ఏరియా ఆసుపత్రిని పరిశీలించి అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 15న జరిగిన కర్ల రాజేష్ మృతి పోలీసులు చిత్రహింసలు చేయడం వలనే జరిగింది తప్ప అనారోగ్య కారణాలు కాదన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసు దేశంలో గతంలో జరిగిన లాకప్ డెత్ కేసులకు భిన్నంగా ఉందన్నారు. చాలా సందర్భాల్లో లాకప్ డెత్ కేసులకు సంబంధించి కేసు విషయంలో ఫిర్యాదు నమోదు, ఎఫ్ ఐ ఆర్ అనంతరం కస్టడీలోకి తీసుకొని విచారణ అందులో భాగంగా లాకప్ డెత్ మరణాలు జరుగుతాయన్నారు. పోలీసులు కర్ల రాజేష్ పై



కేసు నమోదు చేసిన తేదీలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయన్నారు. బాధిత కుటుంబ సభ్యులు చెప్పిన విధంగా కర్ల రాజేష్ ను నవంబర్ 4న నిర్బంధంలో తీసుకొని చిత్రహింసలు పెట్టారని, కానీ పోలీసులు పేర్కొన్న ఎఫ్ఐఆర్లో నవంబర్ 9వ తేదీ గా చూపించారన్నారు. పదవ తేదీ రిమాండ్ చేసినట్టు పేర్కొన్నారని తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు లేకుండా చనిపోయిన రాజేష్ ను ముందస్తు కస్టడీలోకి తీసుకొని పోలీసులు ఇష్టం వచ్చినట్లు కొట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిట్ విచారణ జరిపించా లని ఆయన డిమాండ్ చేశారు. మొదట రాజేష్ మృతి కేసులో ఎలాంటి తప్పిదం లేదని ఉన్నత అధికారులు పేర్కొని తర్వాత లభించిన ఆధారాలు ప్రకారం ఒక సీఐ ను సస్పెండ్ చేశారని, పూర్తి బాధ్యుడైన ఎస్సైను సూర్యాపేటకు అటాచ్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసును పూర్తిగా కప్పిపుచ్చే ప్రయత్నాలు జరిగాయని ఇది ముమ్మాటికి పోలీసుల హత్య అన్నారు. ఈ కేసులో హుజూర్ నగర్ సీఐ పాత్ర కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పూర్తిస్థాయి విచారణలో వాస్తవాలు వెలులోకి వస్తాయన్నారు. ఈ కేసును సూర్యాపేట పోలీస్ అధికారులు కాకుండా ప్రత్యేక సిట్ అధికారుల ద్వారా విచారణ చేయాలని డిజిపి శివధర్ రెడ్డికి ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశానన్నారు. నేరం చేసిన వారితో పాటు చట్ట ప్రకా రం నేరాన్ని కప్పిపుచ్చాల ని చేసే వారు కూడా శిక్షార్హు లే అని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ప్రసాద్, చింత్ర్యాల నాగయ్య, ఒగ్గు విశాఖ, మంద నాగరాజు, మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు తదితర నాయకులు ఉన్నారు

## ఎల్లగిరి లో గ్రామ పంచాయతీ పాలకవర్గం శ్రమదానం

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి గ్రామంలో శనివారం సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చీపిరి పట్టి శ్రమదానం ద్వారా గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందకట్ల సురేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ భవాని, వార్డ్ మెంబర్స్ కొత్త మోనిక బాలరాజు, కొత్త సంతోష నర్సింహా, బాలగోని శివ శంకర్, కొత్త పూజ ప్రవీణ్, మేకల సందీప్ రెడ్డి, పంబాల బాల మల్లేష్, మొహమ్మద్ ఇబ్రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**బీబీనగర్, జనవరి 3 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ ఏర్పాటు చేసిన క్యాలెండర్ ను శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నా హరినాథ్ రెడ్డి, కొండమడుగు మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్పీని సన్మానించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ విభాగాన్ని రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి విభజించి ప్రత్యేక యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ యూనిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ నూతన ఎస్పీ అక్షాంశ్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



# పోరాటాలతో ప్రజా సమస్యల పరిష్కారం

## మల్లు నాగార్జున రెడ్డి అయ్యన్న ఆశయాలు సాధించాలి

**గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రజా పోరాటాలు, ఉద్యమాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు స్వర్గీయ పుల్లెంల అయ్యన్న సంతాప సభ శనివారం మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం నిలబడి పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ నేనని అన్నారు. స్వర్గీయ అయ్యన్న ఈ ప్రాంత ఎర్రజెండా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు, స్వర్గీయ సిపిఎం ఉద్యమ నేత మెదరమెట్ల సీతారామయ్య నమ్మిన బంటుగా పనిచేసిన అయ్యన్న ఆశయాలు సాధించాలని ఆయన కోరారు. అయ్యన్న చివరి వరకు ఎర్రజెండా నీడలో ఎర్రజెండా పక్షాన పోరాటం చేశారని, గీత కార్మికుల సమస్యలపై, వ్యవసాయ కార్మిక సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు బంగారయ్య, గ్రామ ఉపసర్పంచి సోమయ్య, మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బిక్షమయ్య, రాంబాబు, కాశయ్య, నందిపాటి సైదులు, వెంకన్న, పుల్లెంల సైదులు, స్వర్గీయ అయ్యన్న కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న శ్రీ కోదండ రామాలయంలో ముగ్గుల పోటీలు

నేరేడుచర్ల జనవరి 3 ప్రభాతవార్త



నేరేడు చర్లలో నిశ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసం, సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12న ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈనెల 11 సాయంత్రం 5 గంటల వరకు ఆలయ కమిటీకి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. పోటీల లో గెలుపొందిన మహిళలకు ఆసక్తికరమైన బహుమతులు ఇవ్వబడునని, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే మహిళలు వారి రంగులు వారే తెచ్చుకోవాలని కోరారు, అత్యధిక సంఖ్యలో మహిళలు ముగ్గుల పోటీల లో పాల్గొనాలని కోరారు

# సావిత్రి బాయ్ జీవితం అందరికీ ఆదర్శం

గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :



సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన మహిళ చైతన్య మూర్తిగా ఆయన అభివర్ణించారు. నేటి యువత ఆమెని ఆదర్శంగా తీసుకుని సమాజం పట్ల అవగాహనతో చైతన్యవంతమైన పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. తమ హక్కుల పరిరక్షణకై అహర్నిశలు పోరాటాలు చేయాలని, చదువుతూనే జీవితం సన్మార్గంలో పయనం చేస్తుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు చదువు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కోరారు. మొదట సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మచ్చ మురళి, అనంత కరుణాకర్, రామ్ మధు, నందిపాటి నరహరి, రామ్ సతీష్, నకిరికంటి రమేష్, అజహరుద్దీన్, అనంతు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అస్తవ్యస్తంగా మున్సిపాలిటీ ఓటర్ జాబితా

హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, ప్రభాతవార్త :



మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా విడుదల చేసిన నూతన ఓటర్ లిస్టులో ఓటర్ల పేర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం కమిషనర్ శ్రీనివాసరెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఓటర్ల జాబితా సరి చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ 28 వార్డులకు గాను విడుదల చేసిన ఓటర్ లిస్టులో అనేక మంది కుటుంబ పేర్లు తారుమారై వేరే వార్డులకు వెళ్లాయని తమ ఓట్లు ఎక్కడున్నాయో తెలుసుకోలేని విధంగా ఓటర్ల లిస్టు ఉందని అన్నారు. రెండు సంవత్సరాల నుంచి ప్రతివారం రెవిన్యూ అధికారులు రాజకీయ పార్టీల సమావేశాలు ఏర్పాటుచేసి, ఎవరి ఓట్లు తీసివేయడం జరగదు. కుటుంబం ఇల్లు ఏ వార్డు లో ఉంటే అవార్డులోనే ఓట్లు ఉంచుతామని పదేపదే చెప్పి నేడు ఓటర్ల లిస్టు పూర్తిగా అస్తవ్యస్తంగా రూపొందించా రన్నారు.కొందరు రాజకీయ నాయకులు తమకు అనుకూల మైన వారి పేర్లను వారు పోటీ చేయాలనుకునే వార్డులలో వార్డుకు సంబంధం లేని ఇతర ప్రాంతాల వారి ఓట్లు మార్పు చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయని పూర్తిస్థాయిలో ఓటరు జాబితాను పరిశీలించి విచారణ జరిపి ఓటరు జాబితా సక్రమంగా రూపొందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్ర హ్మం, వట్టేపు సైదులు, నాయ కులు తుమ్మకొమ్మ యోన, రేపా కుల మురళి చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, దుగ్గి వేణు వట్టికూటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# శ్రీవేంకటేశ్వరునికి ఘనంగా పాలాభిషేకములు

మేళ్ళచెరువు జనవరి 03 ప్రభాతవార్త:



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ 19వ రోజు కార్యక్రమాలలో భాగంగా పాలాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 19వ పాశురగానం, పఠనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధా కృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితక్క పర్యటన జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు ఆదివారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్క పర్యటన కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయ కులు కే ఎల్ ఎన్ రావు కోరారు క శనివారం హుజూర్ నగర్ పట్ట ణంలో జరిగిన తెలంగాణ జాగృతి ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ కవితక్క పర్యట నలో భాగంగా మధ్యా హ్నం 1.30 మిర్యాలగూడ రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు ర్యా లీ నిర్వహించి బిఆర్ అంబేద్కర్ విగ్రహం తోపాటు అమరుల సూపం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ప్రభు త్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ విద్యావంతులు, ఉద్యమకారులు మేధావులు, విద్యార్థులు యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి కే గోవ ర్ధన్, నాయకులు ఎస్కే మస్తాన్, కే ఎస్ ఎన్ రెడ్డి, ధరావత్ లక్ష్మ ణ్, వెన్న వేణు, నరసింహారావు పాల్గొన్నారు

# ఘనంగా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి

గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :

సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని గరిడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త అని భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయులని తెలిపారు. సమాజంలో అసమానతలు రూపుమాపడం కోసం ఆమె ఎనలేని కృషి చేసిందని తెలిపారు. ఆమెని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను శాలవులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల రాణి, శోభన, భాగ్యలక్ష్మి, పుతిలి బేగం, సిహెచ్ కల్పన, నాగరాజు, ఎస్ వెంకటేశ్వర్లు, జి సత్యనారాయణ, ఎండి ఖాజా మొయినుద్దీన్, డి హుస్సేన్, ఎం కృష్ణ ప్రసాద్, సీఆర్పీ రామకృష్ణ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల జనవరి 3 ప్రభాతవార్త



పి ఆర్ టి యు పి ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,మండల శాఖ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు , పరమేష్, బాలు జిల్లా గౌరవ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి కట్టా శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం సత్యనారాయణ జిల్లా కార్యదర్శ జె శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు ఎం శ్రీనివాస్ రెడ్డిమండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి మండల ఉపాధ్యక్షులు డి నాగయ్య మండల ఉపాధ్యక్షురాలు బి విజయ మండల మహిళా కార్యదర్శి నాగవాణి భానుమతి పి రవి జయప్రకాశ్ రెడ్డి ఎన్ విజయకుమార్ బి శ్రీనివాస్ టి రామ్మూర్తి సైదిరెడ్డి బికోజి జానకి రాములు బి కృష్ణారెడ్డి ఆర్ గోప కే సైదయ్య సరస్వతి నగేష్ తదితరులు పాల్గొన్నారు

## పోష్ ఆక్ట్‌పై అవగాహన కలిగి ఉండాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం ద్వారా పోష్ యాక్ట్ (పని ప్రదేశాలలో మహిళలకు లైంగిక వేధింపుల నివారణ, రక్షణ, పరిష్కార చట్టం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీయుత భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ప్రభుత్వ విభాగంలో తప్పనిసరిగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ,లోకల్ కంప్లైంట్ కమిటీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక వారం లోపు అన్ని శాఖల్లో ఈ కమిటీల ఏర్పాటు పూర్తిచేసి, పోష్ యాక్ట్‌పై ప్రతి ఉద్యోగికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటైన అనంతరం యూనిట్ కార్యాలయాలు, మండలాలు, గ్రామాల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులకు సమస్య ఎదురైనప్పుడు ఎక్కడ ఫిర్యాదు చేయాలి, ఎంతకాలంలో ఫిర్యాదు చేయాలి అనే విషయాలు స్పష్టంగా తెలుసుకుని ఉండాలని అన్నారు. ఆఫీసర్ స్థాయి నుంచి అటెండర్ వరకు ప్రతి ఉద్యోగికి పోష్ యాక్ట్‌పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి జయమ్మ మాట్లాడుతూ, పని ప్రదేశాలలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే మూడు నెలల లోపు కంప్లైంట్ ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకల్ కంప్లైంట్ కమిటీ జిల్లా చైర్పర్సన్ ప్రమీల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, సీఈఓ శోభారాణి, జిల్లా డీఎం !! హెచ్ ఓ డాక్టర్ మనోహర్, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, ఐడి ఓ సి కార్యాలయ సముదాయం లోని అన్ని శాఖల మహిళా ,పురుష ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థినిలకు అవగాహ

**మోతె, జనవరి 3 ప్రభాత వార్త..**



జిల్లా ఎస్పీ కే.నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం మోతె మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలు, డ్రగ్స్, షీ టీమ్స్ అంశాలపై పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినిలు ట్రాఫిక్ నియమాలు పాటించడంతో పాటు సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాంక్, ఏటీఎం, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలియజేయవద్దని, సైబర్ మోసాలపై 1930కు ఫిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100 లేదా షీ టీం నెంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవి ఇంచార్జి ప్రిన్సిపాల్ క్రాంతి కుమారి, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, చందు, లింగయ్య ,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, గురు లింగం, మహిళ ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

**భువనగిరి రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ఉపాధ్యాయురాలుగా బాలికల చదువుకై స్త్రీల స్వేచ్ఛకు కోసం వారు చేసిన ఎన్నో సేవలు మరువలేని మని అన్నారు. ఈ కార్యక్రమంలో



సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు

## నక్ష బాటను పునరుద్ధరించాలి



**. బొమ్మలరామారం జనవరి 3 ప్రభాతవార్త:**

మండల కేంద్రం నుండి జీయపల్లి వరకు పూర్వం నడిచిన నక్ష బాటను పునరుద్ధరించాలని శనివారం తాసిల్దార్ కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వయసు రాజేష్ పైలెట్ దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు. గ్రామ వార్డు సభ్యులు యువకులు అందరు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బొమ్మలరామారం మండల కేంద్ర.మైసమ్మ గుడి నుండి జీయపల్లి వరకు వెళ్లే నక్షబాటను సర్వే చేయించి బౌండరీలు పాతాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.....

## జిల్లా న్యాయశాఖ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


**భువనగిరి రూరల్ జనవరి 3 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్యూడిషియల్ ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు చేతుల మీదుగ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, ప్రత్యేక అదనపు జిల్లా న్యాయమూర్తి మిలింద్ కాంబ్లీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి యం. ఉష్యశ్రీ, జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్, యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కె. చండీశ్వరి దేవి, జిల్లా కోర్టు ఎ ఒ. రాంకోటి, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.నరేష్ గౌడ్, హానోరరి అధ్యక్షులు సిహెచ్. జనార్దన్ రెడ్డి, కార్యదర్శి యం. యాదగిరి, ఉపాధ్యక్షులు అశోక్, సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**మిర్యాలగూడ, జనవరి3. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన రామలక్ష్మమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ జక్కుల రమణమ్మఎల్లయ్య యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం దహన సంస్కారాలకు హాజరైన బంధుమిత్రులకు, కుటుంబ సభ్యులకు భోజన వసతి సౌకర్యం కల్పించారు. సర్పంచ్ దాతృత్వాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి చనిపోయిన తర్వాత చివరి కార్యక్రమంలో తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెట్టి లింగయ్య, బొద్దుపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ దొండ రామరాజు యాదవ్, తలకొప్పుల సైదులు, గుండెబోయిన నరేందర్, కిరణ్, కోటయ్య, ఎస్ కె జానీ. సైదులు, శ్రీను, ఇసాక్,సతీష్,అంజి తదితరులున్నారు.

## సావిత్రిబా పూలే సేవలు మరువలేనివి

**భువనగిరి రూరల్ జనవరి 3 ప్రభాతవార్త :**

స్త్రీ విద్య,వికాసం, అణచివేత నుండి వికాసం విషయంలో సావిత్రిబాయి సేవలు యావత్ భారతజాతి మర్చిపోలేనివని బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు, జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి అన్నారు.శనివారం స్థానిక జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయునిగా అనేకమంది బాలికలను విద్య నేర్పుకునే విధంగా సమాజంలో మార్పు తీసుకురాగలిగారని అన్నారు. సమాజంలోనే స్త్రీలపై వివక్ష కు వ్యతిరేకంగా పోరాటం చేసి బాలికల విద్య, మహిళా సాధికారత విషయంలో కృషి చేశారని వారి సేవలు యావత్ జాతి మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పోత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్ మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, బిసి జాక్ సమన్వయ కర్త మెరుగు మధు, వెంకటేష్, బాలరాజ్, ఇమ్రాన్,కొడాలి వెంకటేష్, శోబన్ బాబు, రత్నపురం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ అండ

**గుర్రంపోడు, జనవరి 03, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని కోయిగురోని బావి గ్రామపంచాయతీ వెంకటాపురం గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ముందుకొచ్చారు.కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొండలు కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో, యూనియన్ సభ్యులందరూ కలిసి రూ. 46,000 నగదును సేకరించారు. శనివారం రోజున మృతుడి స్వగృహానికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు కొండలుకు భార్య, కూతురు మరియు కుమారుడు ఉన్నారు.దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న తోటి వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ట్రాక్టర్ యూనియన్ సభ్యుల ఉదారతను గ్రామస్తులు మరియు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## తండా పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్ రాంజీ



రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని పుట్టగూడెం తండా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ రాంజీ నాయక్ చౌహాన్ ఈ సందర్భంగా మాట్లాడారు. భారతదేశం మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి జయంతి శుభాకాంక్షలు తెలిపారు అట్టి మహానుభావురాలు జయంతి రోజు మొక్క నాటి ఆ మొక్క కి సావిత్రి భాయి పేరు నామకరణ చేశారు ఇక పై ఆ మొక్కను సావిత్రి భాయి అని పిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎ ఎం సి డైరెక్టర్ రాములు నాయక్ దేవుల నాయక్ సీతారాం నాయక్ మాన్య కార్యదర్శి రాజేష్ కారోబార్ వసంత సిబంధులు వెంకటేష్ త్రిత్రి నర్సింలు హట్టి జగన్ తిరుపతి పాల్గొన్నారు

## ప్రధాని పై విమర్శలు చేయడానికి ఖండిస్తున్నాం.

.ఆలేరు, జనవరి 3,ప్రభాతవార్త:



నిన్న జరిగిన అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సాంబశివరావు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు. శనివారం ఆలేరు మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కగార్ ఆపరేషన్‌ను నిలిపివేయాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు ముందుకు రావడం సిగ్గుచేటని విమర్శించారు. నక్సలైట్ల పేరుతో దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్న శక్తులను పరోక్షంగా సమర్థించడం తగదన్నారు. ప్రపంచ దేశాలు నేడు ప్రధాని నరేంద్ర మోడీకి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతూ గౌరవిస్తున్నాయని, అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ పెరిగిందని తెలిపారు. అలాంటి ప్రధానిని దేశంలోనే కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలు అవమానించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. కమ్యూనిస్టు పాలన ఉన్న దేశాల్లో కూడా నరేంద్ర మోడీకి గౌరవం లభిస్తోందని, కానీ దేశంలో ఉన్న కమ్యూనిస్టు నాయకులకు ఆ గౌరవ భావన ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీలపై విశ్వాసం క్రమంగా తగ్గిపోతున్నదని, రోజురోజుకు ఆ పార్టీలు రాజకీయంగా కనుమరుగవుతున్నాయని వ్యాఖ్యానించారు.ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు భవిష్యత్ ఉండదని నీరటి చంద్రమోహన్ హెచ్చరించారు.

## కోతుల సమస్య పరిష్కారానికి ఆర్టిఐ కమిషనర్ హామీ



తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాత వార్త

తుర్కపల్లిలో రైతులను ప్రజలను బెంబేలెత్తిస్తున్న కోతుల సమస్యపై ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, గ్రామస్తులు ఆయనను కలిసి సమస్య దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి కోతులను పట్టించి అడవిలో వదిలేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా కోతుల దాడుల్లో ఇబ్బందులు పడుతున్నట్లు, కోతులు గుంపులు గుంపులుగా ఇండ్ల పైకి రావడం, పంటలను నాశనం చేయడం, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు. గ్రామ సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు సహకరించి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు .అనంతరం నూతన సర్పంచ్, పాలకవర్గం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## లక్ష్య సాధన దిశగా వేస్ట్ టు హెల్త్ కార్యక్రమం...



రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త

తెలంగాణ తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్. జి. సి) లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం రాజాపేట లోని పీఎంశ్రీ జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తద్క రాజు ఆధ్వర్యంలో,ఖీ వేస్ట్ టు వెల్త్ ఖీ. కార్యక్రమం ఉత్సాహంగా లక్ష్యసాధనకు దిశగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట ,తుర్కపల్లి, మోట కొండూరు మండలాలకు చెందిన 28 పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఎక్స్‌హిబిట్స్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పనికిరాని లేదా అవసరం లేని వస్తువులను ఏదైనా పనికి వచ్చే వస్తువుగా తయారు చేయడం లేదా అలంకరణ వస్తువుగా ఉపయోగించే విధంగా రూపొందించడం అనే మోటోతో ఈ ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎగ్జిబిట్స్ లో మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ యాదగిరి పల్లికి చెందిన లక్ష్మీ ప్రసన్నకు, రెండో బహుమతి మోటకొండూరు ఉన్నత పాఠశాలకు చెందిన బి. రాకేష్ కు, మూడో బహుమతి రాజపేట ఉన్నత పాఠశాలకు చెందిన మధులికకు, పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన శోభారాణి , కన్సోలేషన్ బహుమతులు పారుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన స్పందన, రఘునాథ్ పూర్ పాఠశాలకు చెందిన మహేష్ లు దక్కించుకున్నారు. వారికి బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసి స్టేట్ కోఆర్డినేటర్ రాధిక, మండల విద్యాధికారి చంద రమేష్, రాజపేట సర్పంచ కోయ మధు, ఉపసర్పంచ్ నమిల కేదారి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, నేమిల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్మయి లు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోటీలు బహుమతుల పంపిణీ: రాజాపేట మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ల్లో చదువుతున్న మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు పీఎం శ్రీ రాజపేట ఉన్నత పాఠశాల లో స్పెల్ బీ ,స్టోరీ రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 22 ప్రాథమిక



పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న వారిలో మూడో తరగతి విభాగంలో ఎంపీపీఎస్ కుర్రారం పాఠశాలకు చెందిన ఉదయశ్రీ, రెండో బహుమతిని ఎంపీపీఎస్ సింగారం పాఠశాల కు చెందిన నిస్సార్, నాలుగో తరగతి విభాగంలో ఎంపీపీఎస్ కల్వపల్లి పాఠశాలకు చెందిన సహస్ర, ఉత్తేజులు మొదటి ,రెండవ బహుమతులు గెలుపొందగా వారికి అందజేసి అభినందించారు. ఐదవ తరగతి విభాగంలో ఎంపీపీఎస్ పాముకుంటకు చెందిన సోఫియాన్,ఎంపీపీఎస్ దూది వెంకటాపూర్ కి చెందిన బిందు శ్రీ ,మొదటి ,రెండవ బహుమతులు పొందారు. స్టోరీ రైటింగ్ కాంపిటీషన్స్ లో మూడవ తరగతి విభాగంలో ఎంపీపీఎస్ కొత్తజాలకు చెందిన యశస్విని,ఎంపీపీఎస్ సింగారం చెందిన రిత్విక ,మొదటి, రెండో బహుమతులు పొందారు. నాలుగో తరగతి విభాగంలో ఎంపీపీఎస్ దూది వెంకటాపూర్ కి చెందిన చైత్ర, ఐశ్వర్య మొదటి, రెండవ బహుమతులు పొందడం, ఐదవ తరగతి విభాగంలో ఎంపీపీఎస్ పుట్టగూడెంకు చెందిన గౌతమి,ఎంపీపీఎస్ పాము కుంటకు చెందిన సోఫియా ,మొదటి ,రెండో బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైనకోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి లకు పాఠశాల తరపున సన్మానం చేశారు. కార్యక్రమాన్ని లక్ష్యసాధన దిశగా నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులు తదక రాజును పాల్గొన్న అందరూ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్నికల వ్యాయ పరిశీలకులకు ఖర్చుల వివరాలను అందజేసిన సర్పంచులు



తుర్కపల్లి ,జనవరి 3 ప్రభాతవా ర్తతుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేసిన తమ ఎలక్షన్ ఖర్చు వివరాలను వ్యాయా పరిశీలకులకు శనివారం అందజేశారు. గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీలో సర్పంచులు, వార్డు సభ్యులుగా పోటీలో నిలిచిన అభ్యర్థులు వ్యాయ పరిశీలకులకు ఎలక్షన్ ఖర్చుల లెక్కను, బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ లను, ఖర్చుల వివరాలను అందజేసినట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు

## పూర్తిస్థాయి సర్పంచ్ ఫోరమ్ ఏర్పాటు కావాలి.



.ఆలేరు, జనవరి 3 ,ప్రభాతవార్త:

ఆలేరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పూర్తిస్థాయిలోనే ఫోరం ఏర్పాటు చేయాలని టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్ కుమార్ ఆరోపించారు. శనివారం ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నిన్న కొంతమంది సర్పంచులు ఫోరమ్ ఏర్పాటు చేసినట్లు సోషల్ మీడియాలో చూసినట్లు తెలిపారు. అయితే ఆ ఫోరమ్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో కాకుండా, ఒకే రాజకీయ పార్టీకి చెందిన సర్పంచులతో మాత్రమే ఏర్పాటు చేసిన ఫోరమ్‌లా కనిపిస్తోందని వారు అభిప్రాయపడ్డారు. అందువల్ల దాన్ని పూర్తిస్థాయి మండల సర్పంచ్ ఫోరమ్‌గా భావించలేమని స్పష్టం చేశారు.మండల అభివృద్ధి, గ్రామాల సమస్యల పరిష్కారం కోసం అన్ని గ్రామాల, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచులు కలిసి ఒకే వేదికపై సమైక్యంగా ఫోరమ్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా సర్పంచులందరూ ఐక్యంగా ముందుకు వస్తేనే నిజమైన ప్రజాస్వామ్య సర్పంచ్ ఫోరమ్ ఏర్పాటు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు ఏ సి రెడ్డి మంజుల, మొగులగాని నర్సయ్య, వడ్ల శోభన్ బాబు,బేధరబోయిన యకమ్మ,నాయకులు దుపటి వెంకటేష్, పరిదే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న లక్ష్మీమాపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ పార్వతి చిన్న నాయక్, పంచాయితీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు బొల్లు నరసింహులు, రమావత్ నరేష్, సరిత రమేష్, ఓర్సు రాములు ,గ్రామ యువకులు దుబ్బాల నవీన్ రెడ్డి ,మోత్కుపల్లి రవి, వి బి కే కోమటిరెడ్డి కవిత, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు....

**.......కోదాడ, జనవరి 3, ప్రభాతవార్త:**



స్థానిక కె.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ,మరియు రచయిత్రి , శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి విద్య అనే జ్యోతిని వెలిగించిన సంస్కర్తఅనీ, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను దేశంలోనే ప్రథమంగా స్థాపించి, స్త్రీలలో ధైర్యాన్ని నింపి వారి చేతులతో పుస్తకాన్ని పట్టించి, విద్యనే ఆయుధంగా మార్చిన మహనీయురాలు అని, ఆమె చేసిన పోరాటాన్ని మనము స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారతదేశంలో స్త్రీల విముక్తికి కలంతో ప్రశ్నించిన తొలి కవయిత్రి ఆమె, సమాజం స్త్రీని మౌనంగా ఉండమని ఆదేశించిన కాలంలో వారిలో ప్రశ్నించే తత్వాన్ని నింపి కుల వ్యవస్థను బ్రాహ్మణీయ ఆచారాలను స్త్రీలపై జరుగుతున్న అణచివేతను నిస్సంకోచంగా ప్రశ్నించేలా తీర్చిదిద్దింది. దేశంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు రచయిత్రిగా మహిళలలో ఉత్సాహాన్ని నింపి అనేకమందికి ధైర్యాన్ని ఇచ్చింది. దేశంలో భయంకరమైన ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు రోగుల దగ్గరకు వెళ్లి వారికి సేవలు చేస్తూ వారిలో ధైర్యాన్ని నింపిందన్నారు. ఈ సమాజంలో విద్యే విముక్తికి మార్గమని, తన కలం తో సమాజాన్ని ప్రశ్నించి అందరికీ ఆదర్శమూర్తి అయిందన్నారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి వేముల వెంకటేశ్వర్లు, జి. యాదగిరి,వి. బలబీమ రావు, ఆర్.రమేష్,పి. రాజేష్, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, పి.తిరుమల, ఎస్. గోపి కృష్ణ, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కె.ముస్తఫా, జె.తిరుపతయ్య, ఎస్.కె.ఆరీఫ్, కె. శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్త్రీలకు విద్య హక్కు కల్పించడంలో విశేష పాత్ర



**మునగాల ,జనవరి 3, ప్రభాతవార్త**

:స్త్రీలకు విద్య హక్కును కల్పించడంలో సావిత్రిబాయి పూలే విశేష పాత్ర కృషి చేసిందని ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆమె 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావా గ్రామంలో జన్మించారన్నారు.తను చిన్న వయసులోనే జ్యోతిరావు పూలేను వివాహం చేసుకున్నారు, జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఆమె విద్యాభ్యాసం ప్రారంభించారు, చీకటి కాలంలో జ్ఞానానికి తెరిచిన తొలి పలువురికి జ్ఞానాన్ని పంచారన్నారు. మహిళా ఉద్యమానికి ఓ పునాది, స్త్రీ కి అక్షరం,హక్కుని ధైర్యంగా చెప్పిన స్వరం,ఆమె ఆత్మ గౌరవ ప్రతీకగా నిలబడాలంటే స్త్రీకి విద్య అవసరమని గట్టిగా నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. దళితులు అణగారిన వర్గాల జీవితంలో కొత్త వెలుగు నింపేందుకు బోధనతో సమ సమాజం కోసం కృషి చేసిన ఆమె జీవితం ప్రతీ మహిళకు, యువతకు ఆదర్శనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచం ఇందిర, నాగమ్మ, పావని, నాగమణి, పర్వీన బేగం, రేణుక, పాల్గొన్నారు

# మున్సిపల్ పీఠం బీఆర్ఎస్దే :గొంగిడి

**ఆలేరు, జనవరి 3, ప్రభాతవార్త :**



రానున్న ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని, ప్రజలు ఇంకా కేసీఆర్ నాయకత్వంపైనే నమ్మకం ఉంచారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ మున్సిపల్ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన అభ్యర్థి గెలిస్తే ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే, ఆ మాటను నిలబెట్టుకోలేదన్నారు. ఓటర్లను వివిధ రకాలుగా బెదిరించే ధోరణితో ప్రస్తుత ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైల్వే గేట్ అండర్పాస్ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి రూ.6.50 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. ఆలేరు సమస్యల పరిష్కారానికి అ ఖిలపక్షాలు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిస్తూ, ప్రజా పోరాటాలకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆలేరు పట్టణ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పట్టుదలతో, ఐక్యతతో పనిచేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సబండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములై పనిచేసినప్పుడే తెలంగాణ సాధ్యమైందని, అదే ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణానికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినప్పటికీ, అధికారంలో ఉన్నవారు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. పట్టణంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి స్థలం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి జడ్పీటీసీ బోట్ల పరమేశ్వర్, ఆడెపు బాలస్వామి, మదని పిలిఫ్, జంపాల దశరథ, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, రాయపూరం నర్సింహులు, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, బాలయ్య పల్లె మహేష్,బీదాని మధు, కుతటి అంజన్,కటకం బాలరాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పిని కలిసిన సిపిఐ నేతలు

**రాజపేట, జనవరి 3 ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం శనివారం కలిశారు. కలిసి శాలువాతో సత్కరించారు. సందర్భంగా జిల్లా లో పేద ప్రజల సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు. పేద ప్రజలకు స్టేషన్లో సమన్యాయం అందించాలని కోరినట్లు తెలిపారు.ఎస్పీని కలిసిన వారిలో సిపిఐ నాయకులు పెంట రమేష్ , యాదగిరిగుట్ట యాదవ సంఘం మండల అధ్యక్షుడు పసుల బాలయ్య ఉన్నారు.

# అనుమతి లేకుండా చెట్ల నరికి వేత

**రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త**



గత గ్రామపంచాయతి పాలకవర్గం పెంచిన చెట్లు ఎవరికి సమాచారం అందించకుండా ఏకపక్ష నిర్ణయంతో మంత్రాల సుమన్ అనే వ్యక్తి నరికిన విషయంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. శనివారం సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బేగంపేట గ్రామం ప్రధాన రోడ్ వెంట నాటిన చెట్లను మిషన్ల ద్వారా నరికించి వేశాడని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించాలన్నారు. 2019 లో గ్రామానికి చెందిన కొందరు యువజన సంఘాల సభ్యులు తామే స్వయంగా చెట్లను కొనుగోలు చేసి వాటి యొక్క పరిరక్షణ కోసం జాలీలను కూడా తెచ్చి అప్పటి సర్పంచ్ పంబ కరుణాకర్ కు వీటిని నాటించమని కోరగా గత సర్పంచ్ ఎం.పి.ఓ అనుమతితో పనికి ఆహార పథకంలో భాగంగా బేగంపేట బస్టాండ్ నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లను నాటించడం జరిగిందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని, ప్రతి ఒక్కరూ పర్యావరణ రక్షణ భవిష్యత్తును కాపాడుకోవాలని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిందని, పర్యావరణ పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశించిందన్నారు. కొందరు వ్యక్తులు చెట్లను నరికి వేస్తూ పర్యావరణం విధ్వంసం చేస్తున్నారని, వీరిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని భారీ జరిమానాలు విధించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. గతంలో గ్రామంలో రెండు చెట్లను కొట్టి వేసినందుకు గ్రామ కార్యదర్శి కేసు పెట్టడం జరిగిం దని గుర్తు చేస్తూ చెట్లు నరికి వేసిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుడైన గత సర్పంచ్ కర్ణాకర్ నాటించిన చెట్లను ఓర్వలేక నిర్ధాక్షణంగా మంత్రాల సుమన్ అనే వ్యక్తి కొట్టి వేయించి అవమాన పరిచాడని దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# స్త్రీ జాతి ఉద్ధరణకు బాటలు వేసిన మహాత్మురాలు సావిత్రిబాయి పూలే:

**రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త**

స్త్రీవిద్యకు నాంది పలికిన సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం గాంధీ కూడలిలో అఖిలపక్ష నేతలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరక్షరాస్యత, అజ్ఞానం, మూఢనమ్మకాలతో, అంధకారంతో కొట్టుమిట్టాడుతున్న శూద్ర, అతిశూద్ర జీవన విధానం విద్య ద్వారానే మార్పులు వస్తాయని దేశంలోనే మొట్టమొదటి పాఠశాల ఏర్పాటుచేసి విద్యా బోధనకు కృషిచేసి మొదటి ఉపాధ్యాయురాలుగా చరిత్రకెక్కిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెమిల మహేందర్ గౌడ్, సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జస్వంత్, డాక్టర్ రవి, భోగ జ్ఞానేందర్, ఎక్కల దేవి లక్ష్మయ్య, దూసరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# టాలెంట్ టెస్టులో కాల్వపల్లి వాసులు విజేతలు

**రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఈ ఎల్ ఎల్ బి ఈ ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన, ఒకే కుటుంబానికి చెందిన, కాకల్ల లింగం. కూతురు, కొడుకు కు మొదటి బహుమతి కాకల్ల సహస్ర కు, రెండవ బహుమతి కాకల్ల ఉత్తేజ్ లకు రావడం జరిగింది. వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పలకలు పంపిణీ

**ఆలేరు, జనవరి 3, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ ఉపసర్పంచ్ సైదాపురం మోనిక సురేష్ దంపతుల కూతురు జశ్విత నాలుగవ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఆనందంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ఈ విధమైన కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఉపాధ్యాయులు ప్రశంసించారు. జశ్వితకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రాజాపేట జనవరి 3 ప్రభాతవార్త**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు మండలంలోని సోమారం ప్రభుత్వ పాఠశాలలో జరిగాయి. శనివారం గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకూబ్,ఉప సర్పంచ్ జంగా శ్రీకాంత్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వర్,అమృత లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి.నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు అంగన్వాడి ఉపాధ్యాయురాలు భూలక్ష్మి, గ్రామస్తులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజకుమార్

గరిడేపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెలిదండ గ్రామానికి చెందిన మా శెట్టి రాజ్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుకడపు మహేష్ గౌడ్, గరిడేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగరికంటి సతీష్ చేతుల మీదుగా రాజ్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగరికంటి సతీష్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నగాని వెంకన్న, నరసింహారావు, రఘు రఘు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను పేదలకు గడపగడపకు చేర్చిన ఘనత పూలే దంపతులదే

పాలకవీడు,జనవరి,3, ప్రభాతవార్త



పాలక వీడు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే 196 వ జయంతిని ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖాధి కారి కాటయ్య ఇంజమూరి అధ్యక్షతన జరుపుకున్నారు భారత దేశంలో అణగారిన వర్గాలకు విద్యనందించి ఈ దేశంలో విద్యను పేదలకు గడపగడపకు చేర్చిన ఘనత పూలే దంపతులకే చెందుతుందన్నారు అసమానతలతో ఉన్న ఆనాటి సమాజానికి అణగారిన వర్గాల మహిళలకు విద్యా ప్రాముఖ్యతను తెలియ పరిచిన సావిత్రి భాయి పూలే కృషిని కొనియాడారు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు స్వప్న, సుభాషిణి,రహమతున్నీసా రేష్మాబేగం లను సన్మా నించారు ఇట్టి ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్,సైదులు,శ్రీనివాస్ రెడ్డి, గుగులోతు బాబు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 8న శోభాయాత్ర విజయవంతం చేయడానికి కృషి చేయాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 3, ప్రభాత వార్త :

ఈనెల 8న గురువారం నిర్వ హించే శ్రీ వేణుగోపాల సీతారామ చంద్రస్వామి హుజూర్ నగర్ పట్టణము లో నిర్వహించే శోభయాత్రను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కార్య నిర్వ హణ అధికారి గుజ్జుల కొండారెడ్డి కోరారు. శనివారం రామాలయం లో ఆలయ ధర్మకర్తలు, కమిటీ, ముఖ్యులు భక్తులతో నిర్వహిం చిన శోభాయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా స్వామివారి శోభాయాత్ర ఘనం గా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. శోభాయాత్ర సంద ర్భంగా ఆలయంలో ఉన్న స్వామివార్లను 9 వాహనాలపై ఉంచి భక్తులే బోయిలుగా పట్టణంలో పుర వీధులలో ఊరేగింపు నిర్వ హిస్తా మన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ధర్మకర్తలు, ప్రముఖులు, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు



# విద్యార్థులకు, నిరుపేదలకు అన్నదానం

కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త,

కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి పుట్టినరోజున సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు, భిక్షాటన చేసేవారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్ సహకారంతో అన్నదానం చేశారు. ఈసందర్భం గా ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్, చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ల ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి శివశంకర్ మాట్లాడుతూ తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పిటిసి మాద యాదగిరి జన్మదినం సందర్భంగా ఇంతమంది ఆకలికీ మేలు చేయటం లక్షలు సంపాదించినా ఈ సంతోషం దొరకదని, తమ నేత పుట్టినరోజు పేరు మీద నిరుపేదల ఆకలి తీర్చాలి అనుకున్నాం అని వెల్లడించారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, మాద మమత సైదులు గౌడ్, కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్,




మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు శ్రీను, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, చెవుగోని రవి, నంద్యాల వెంకటరెడ్డి, ముత్యాల లింగయ్య, సోమగాని రామకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్,ముషం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శేఖర్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, స్థానిక నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, పిన్నపురెడ్డి మధు రెడ్డి, కత్తుల శంకర్, కోమటి దశరథ, కొంపల్లి సైదులుగౌడ్, నిమ్మన గొట్టి సైదులు, అంతటి అంజయ్య, మేడి విజయ్ కుమార్, మేకల శివ, ఐతగోని మల్లికార్జున్ గౌడ్ , బొడ్డుపల్లి రమేష్, మద్దెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్పిటిసి మాద యాదగిరి జన్మదిన వేడుకలు

కట్టంగూర్, జనవరి 3, ప్రభాతవార్త,



కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి జన్మదిన వేడుకలను మండల కేంద్ర మైన కట్టంగూర్ లో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై స్థానిక అండర్ పాసింగ్ వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలు పార్టీ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తి మాద యాదగిరి అని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్, గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, మాద మమత సైదులు గౌడ్, కట్టంగూరు ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు శ్రీను, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, వార్డు సభ్యులు అయితగోని సైదులు గౌడ్,ముషం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శేఖర్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, స్థానిక నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, కోమటి దశరథ, కొంపల్లి సైదులు గౌడ్, నిమ్మన గొట్టి సైదులు, అంతటి అంజయ్య, మేడి విజయ్ కుమార్, ఐతగోని మల్లికార్జున్ గౌడ్ , బొడ్డుపల్లి రమేష్ మద్దెల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన హోమం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03



పౌర్ణమితిథి సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో సుదర్శన హోమాన్ని అర్చకులు కారంపొడి కృష్ణమాచారి,వేణు చారిల వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్షి దంపతులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిరోజు ఆలయంలో నిర్వహిస్తున్న తిరుప్పావై సేవ లో



భాగంగా ముక్కోటి ఏకాదశి అనంతరం నుండి సూర్యోదయం తర్వాత నిర్వహించే పాశుర పట్టణ కార్యక్రమంలో ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ కోరారు. అనంతరం దోసపాటి వేణు విజయలక్ష్మి దంపతుల దాతృత్వంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో సర్పంచ్ జేరిపోతుల భరత్, గంధం భాస్కర్ వాణి, అయితరాజు రమేష్ దంపతులు, సామ కొండల్ రెడ్డి, సాంబశివ, దోసపాటి రఘు, దోసపాటి కోటయ్య, కొప్పు నరసింహ, దోసపాటి విష్ణుమూర్తి, ఇడుకుల్లా బిక్షమయ్య, గర్రె కళావతి, జేరిపోతుల పద్మ, బిళ్ళ కండి శ్రీకాంతు గీత, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కెట్పల్లిలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టి ఎస్ యు టి ఎఫ్ ) క్యాలెండర్2026 ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా 2012 ముందు అపాయింట్ అయినటువంటి టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, అట్లాగే పిఆర్సి గడువు ముగిసి రెండున్నర సంవత్సరాలు కావొచ్చింది, దాంతోపాటు ఈ జనవరి తో ఆరు డిఏలు పెండింగ్లో ఉన్నాయి,వాటిని కూడా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా జీపీఫ్, టి ఎస్ జి ఎల్ ఐ, మెడికల్ రియంబర్స్మెంట్, సరెండర్ బిల్లులు, ఇలాంటి పెండింగ్ బిల్లులు చాలా ఉన్నాయి .వీటన్నిటికి కూడా బడ్జెట్ రిలీజ్ చేసి ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరుణ, మండల అధ్యక్షులు నర్రారవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గద్దగూటి ఆదినారాయణ,ఉపాధ్యక్షురాలు సుజాత,కోశాధికారి యనమల నరేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే సేవలు అవిస్మరణీయం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03





సమాజంలో మహిళలు విద్యావంతులైతేనే సమాజం సరైన మార్గంలో పయనిస్తుందని,ఆ దిశలో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఎన్నటికీ అవిస్మరణీయం అని పలువురు కొనియాడారు. శనివారం నార్కెట్పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహింపబడినవి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అధికారికంగా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మహిళా ఉపాధ్యాయులను జాతీయ మహిళా ఉపాధ్యాయిని దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

## పుట్టినరోజున 100మంది నిరుపేదలకు అన్నదానం

నార్కెట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 03



నార్కెట్ పల్లి మండలం నైబాయ్ వాస్తవ్యులు పైళ్ళ సుజాత కుమారుడు పైళ్ళ వినయ్ కుమార్ రెడ్డి పుట్టినరోజున సందర్భంగా నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు, బిక్షాటన చేసేవారికి 100మందికి నిత్యం నిరుపేదలకు అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వాహకులు దైదనాగరాజు సహకారంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రతి ముఖ్యకర్యం లో నిరుపేద లకూ మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా నిజమైన అర్హులైన పేదల ఆకలి తీర్చటం జరుగుతుంది, తన పుట్టినరోజున ఇంత మంది ఆకలికీ మేలు చేయటం లక్షలు సంపాదించినా ఈ సంతోషం దొరకదని, తన పుట్టినరోజు పేరుమీద నిరుపేదల ఆకలి తీర్చాలి అను కున్నాం అని తమ కోరికను నెరవేర్చేందుకు సహకరించిన దైద నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ రాజేందర్ రెడ్డి,సునిల్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,ధర్మేంద్ర రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరలు దుప్పట్ల పంపిణీ

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 03



నల్లగొండ లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి గ్రామంలో మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. నిరుపేద మహిళల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ స్నేహ ఎల్లవేళలా కృషి చేస్తూ ఉంటుందని ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఎఫ్ డబ్ల్యూ సి మామిడి పద్మ అన్నారు. కార్యక్రమంలో రేపాల విజయలక్ష్మి, ట్రెజరర్ వట్టిపల్లి పద్మ,పి శారద, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్ట పునరుద్ధరణకు ఫీల్డ్ అసిస్టెంట్ల ధర్నా

చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతో పాటు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్క్ వద్ద ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో నమ్మకంతో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు అన్యాయం జరగకుండా, చట్టంలో మార్పులు వారి భద్రతను కాపాడే విధంగా ఉండాలని, కాలరాసేలా ఉండకూడదని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మారమ్మ మృతదేహానికి సీపీఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు కోగూరి మారమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం విషయం తెలుసుకున్న ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పామనుగుళ్ల అచ్చాలు తో కలిసి మృతురాలి నివాసానికి వెళ్లి మారమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారమ్మ మరణం సీపీఎం పార్టీకి తీరని లోటన్నారు. మహిళల, కూలీల సమస్యల పరిష్కారం కోసం ఆమె ఎంతగానో పని చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు ఐతరాజు నర్సింహా, నకిరేకంటి రాములు, గ్రామశాఖ కార్యదర్శి పామనుగుళ్ళ దశరథ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కట్ట వెంకటేశం, కొమ్మనపల్లి గోపాల్, పసులోటి రాములు, ఏరుకొండ నగేష్ ఉన్నారు.

## జిల్లా మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని బొల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కారక్రమ్యం నీ ఉద్దేశించి జెండర్ స్పెషలిస్ట్ స్రవంతి మాట్లాడుతూ, ప్రభుత్వ శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు, పథకాలు వాటి వినియోగం, లింగ నిర్ధారణ చట్టం, పరిసరాల పరిశుభ్రత గురించి, మదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేయడం జరిగింది. అలాగే ఉన్నత విద్య, బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్లి చేసుకున్నందుకు వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కల్పన , భరోసా సెంటర్ స్వర్ణలత ,ఆశా కార్యకర్త స్వాతి ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

## చిన్నకాపర్తి ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం

చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, ఈరమల్ల దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహా, దేశపాక మధు, పెరిక రాజులను అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, బీఆర్ అంబేడ్కర్ అవార్డు గ్రహీత పొలిమేర దశరథ శనివారం శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి, అభినందించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందేలా చూడాలని కోరారు. ఈకార్య క్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల పెంపకంతో లాభాలు


చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :



రైతులు చేపల పెంపకంతో లాభాలు గడించవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ చేపల చెరువులు విరివిగా వేసుకోవాలని సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతు నంద్యాల శ్రీను తన వ్యవసాయ పొలంలో చాపల చెరువును తవ్వించగా శనివారం సర్పంచ్ చేతుల మీదుగా చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజు రాజు, ఏపీవో శ్రీలత, ఈసీ వినోద్, పంచాయతీ కార్యదర్శి శారద, ఇతర స్థానిక అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాల్వ కట్టపై నుంచి ట్రాక్టర్ బోల్తా.. రైతు మృతి

చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :



కాల్వ కట్టపై నుంచి ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా కొట్టి రైతు మృతి చెందిన సంఘటన చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపూర్ గ్రామానికి చెందిన మందుల శ్రీశైలం (48) కౌలుకు చేస్తున్న తన పొలాన్ని దున్నేందుకు ట్రాక్టర్‌పై కాల్వ కట్ట వెంట పొలం వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పిన ట్రాక్టర్ కాలువలో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడిన శ్రీశైలం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.